neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి, 10 గురువారం సెప్టెంబర్ 2026 సంపుటి : 22 సంచిక :289 పేజీలు 12 వెల : 5/-

## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త.. పీఆర్‌సీపై ప్రభుత్వం కీలక అడుగు

- పీఆర్‌సీ ప్రక్రియను వేగవంతం చేసే దిశగా కీలక అడుగు
- నివేదిక త్వరగా ఇవ్వాలని పీఆర్‌సీ ఛైర్మన్‌కు సీఎస్ లేఖ
- రెండో పీఆర్‌సీ గడువు ముగుస్తున్న నేపథ్యంలో నిర్ణయం
- బకాయి డీఏల విడుదలపై ఉద్యోగుల నుంచి డిమాండ్లు

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కీలక చర్య చేపట్టింది.

# సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయెన్స్...

## తమిళనాడులో విజయ్ టీవీకే కూటమికి పేరు ఖరారు



తమిళనాడులో విజయ్ ఆధ్వర్యంలోని టీవీకే కూటమి ప్రభుత్వం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ కూటమికి సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయెన్స్ అనే పేరును ఖరారు చేశారు. ఈ మేరకు దీనిపై బుధవారం కూటమి నేతలు సంయుక్తంగా ప్రకటన చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయ్ టీవీకే పార్టీ అత్యధిక స్థానాలు సాధించింది. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు తగినంత మద్దతు లేకపోవడంతో కాంగ్రెస్, ఐయూఎంఎల్, వీసీకే, ఎండీఎంకే పార్టీలతో కలిసి కూటమిగా ఏర్పడి విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే, ఇంతవరకు ఈ కూటమికి పేరు లేదు. దీంతో తమ కూటమికి పేరు పెట్టాలని నేతలు నిర్ణయించారు. బుధవారం చెన్నై, పనైయూర్‌లోని టీవీకే కార్యాలయంలో టీవీకేతోపాటు ఇతర కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. కాంగ్రెస్ నుంచి సీనియర్ లీడర్ మాణిక్కం ఠాగూర్, తరగాయ్ క్యాత్బర్ట్, ప్రవీణ్ చక్రవర్తి, వీసీకే నుంచి ఆ పార్టీ అధినేత తిరుమవలవన్, వన్నీ అరసు, రవి కుమార్, సింధనాయ్ సెల్వన్, ఎండీఎంకే లీడర్ వైకో, దురయ్ వైకో, ఐయూఎంఎల్ నుంచి కేఎం కాదర్ మొహిదీన్, షాజహాన్ హాజరయ్యారు. రాబోయే అనేక ఎన్నికల్లో కూడా కూటమిగా వెళ్లాలని ఆయా పార్టీల నేతలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై స్పష్టత రావాల్సి ఉంది.



# గవర్నర్‌ను కలిసిన కేటీఆర్..

## కాంగ్రెస్ సర్కార్‌పై ఫిర్యాదుల వెల్లువ

- గవర్నర్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ
- 1000 రోజులు గడిచినా కాంగ్రెస్ హామీలు నెరవేర్చలేదని విమర్శ
- తమ ఎమ్మెల్యేలపై పోలీసులు దాడులు చేశారని ఫిర్యాదు
- దాడులకు సంబంధించిన ఆధారాలను గవర్నర్‌కు అందజేత
- రైతు బంధు, నిరుద్యోగ సమస్యలపై ప్రభుత్వ వైఫల్యంపై ఆరోపణ

“బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని పార్టీ ఎమ్మెల్యేల బృందం బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరిస్తోందని ఈ సందర్భంగా వారు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. తమ పార్టీ ఎమ్మెల్యేలపై పోలీసులు దాడులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, అందుకు సంబంధించిన ఆధారాలను గవర్నర్‌కు సమర్పించారు.అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల పాలనకు నిరసనగా నల్ల చొక్కాలు ధరించి అసెంబ్లీకి వెళ్లిన తమ ఎమ్మెల్యేలపై పోలీసులు దౌర్జన్యం చేశారని ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని అవమానించారని, ఈ దాడులపై కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని పేర్కొన్నారు. దీనికి విరుద్ధంగా తమ పార్టీ నేతలపైనే అక్రమంగా కేసులు బనాయించారని ఆయన మండిపడ్డారు.వంద రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, 1,000 రోజులు గడిచినా 420కి పైగా వాగ్దానాలను గాలికొదిలేసిందని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు కింద రూ. 73,000 కోట్లు అందిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం యూరియాను కూడా సరఫరా చేయలేని దుస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. రైతు బీమాను నీరుగార్చి, నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిణామాలపై తక్షణమే జోక్యం చేసుకోవాలని గవర్నర్‌ను కోరినట్లు కేటీఆర్ వివరించారు.”

## ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్ర.. కేసీఆర్‌పై అసెంబ్లీలో

# రేవంత్ ఆరోపణలు



- ప్రజాసమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధమని వెల్లడి
- స్పీకర్‌ను దూషించడంపై రేవంత్ ఆగ్రహం
- బీఆర్ఎస్ సభ్యులను ఉసిగొలిపారని విమర్శ
- స్పీకర్‌కు కేసీఆర్ క్షమాపణ చెప్పలేదని వ్యాఖ్య

“అసెంబ్లీ స్పీకర్‌ను దూషించిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌పై మాటల దాడికి పాల్పడటం పార్లమెంట్, ముంబయి, పుల్వామా దాడులతో సమానమని వ్యాఖ్యానించారు. ప్రజాసమస్యలపై చర్చ జరగకుండా అడ్డుకునేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్రకు తెరతీశారని ఆరోపించారు. శాసనసభలో బుధవారం మాట్లాడిన సీఎం.. స్పీకర్ స్థానాన్ని, ఆయన తల్లిని అవమానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్పీకర్‌ను దూషించిన ఘటనను సభ్యులంతా ముక్తకంఠంతో ఖండించారని తెలిపారు. ఇలాంటి ఘటన తర్వాత కేసీఆర్ స్వయంగా స్పీకర్‌తో మాట్లాడి క్షమాపణలు చెబుతారని ప్రజాస్వామ్యవాదులు భావించారని అన్నారు. కానీ కేసీఆర్ అలా చేయలేదని విమర్శించారు.” ...మిగతా 2 లో...



## ఇది బీఆర్ఎస్ సస్పెన్షన్ కాదు.. ప్రజా సమస్యలపై వేసిన సస్పెన్షన్ వేటు: హరీశ్ రావు

- అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేసిన స్పీకర్
- బీఆర్ఎస్ సభ్యులను కక్షపూరితంగా సస్పెండ్ చేశారన్న హరీశ్

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నామనే భయంతోనే కుట్రలు చేస్తున్నారని మండిపాటుతెలంగాణ శాసన సభ నుంచి బీఆర్ఎస్ సభ్యులను ఈ సెషన్ ముగిసేంత వరకు సస్పెండ్ చేయడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సస్పెన్షన్ కు గురైన తర్వాత మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ...

ఙు20 ఇంధనంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ప్రకటన..

## కేంద్రానికి మద్దతు...

- ఙు20 పెట్రోల్‌తో వాహనాలకు నష్టం లేదన్న మంత్రి పొన్నం ప్రభాకర్
- తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని అసెంబ్లీలో వెల్లడి
- ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ వాదనకు తెలంగాణ మద్దతు



ఇథనాల్ కలిపిన ఈ20 పెట్రోల్ వాడకం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయన్న ప్రచారంలో వాస్తవం లేదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై రాష్ట్రంలో తమకు ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఆయన శాసనసభలో వెల్లడించారు. ఈ20 పెట్రోల్ వల్ల వాహనాలు పాడవుతున్నట్లు వాహన యజమానుల నుంచి గానీ, ఆటోమొబైల్ రంగ నిపుణుల నుంచి గానీ రవాణా శాఖ దృష్టికి ఎటువంటి సమాచారం రాలేదని మంత్రి తెలిపారు.

...మిగతా 2 లో...

## కేసీఆర్‌కు చెడు జరగాలని ఆయన కుటుంబ సభ్యులే కోరుకుంటున్నారు: మహేశ్ గౌడ్

- కేసీఆర్‌కు హాని జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వం కోరుకోలేదన్న మహేశ్ గౌడ్
- కేసీఆర్ గతంలో గాయపడినప్పుడు సీఎం రేవంత్ వెంటనే స్పందించారని వెల్లడి
- కేసీఆర్‌కు రాష్ట్రంలో అత్యధిక భద్రత ఉందని వివరణ
- సిరిసిల్లలో సీఎం రేవంత్‌కు పిండ ప్రదానంపై మహేశ్ గౌడ్ ప్రశ్నలు
- హరీశ్‌రావు క్షుద్ర పూజలు చేస్తున్నారని కవిత మాట్లాడిన వీడియోలు ఉన్నాయని వ్యాఖ్య



బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు హాని జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కోరుకోలేదని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేతగా ఆయనకు తగిన గౌరవం ఇస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నేతలే సీఎం రేవంత్ రెడ్డి పట్ల అనుచితంగా ప్రవరిస్తున్నారని మండిపడ్డారు.అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బుధవారం మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కేసీఆర్ గతంలో బాత్‌రూమ్‌లో జారిపడినప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించారని చెప్పారు. ...మిగతా 2 లో...



## యూపీ ఎన్నికల తర్వాత ఫుల్ ఫోకస్ తెలంగాణపైనే.. బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరు: బండి సంజయ్

- రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే అన్న బండి సంజయ్
- కేసీఆర్ సర్కార్ మెడలు వంచింది బీజేపీయేనని వ్యాఖ్య
- పోలీసుల కేసులకు భయపడాల్సిన అవసరం లేవన్న సంజయ్

తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఈ విజయాన్ని ఏ శక్తీ ఆపలేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే బీజేపీ అధిష్ఠానం దృష్టి పూర్తిగా తెలంగాణపైనే ఉంటుం దని, రాష్ట్రాన్ని దక్కించుకోవడమే తదుపరి లక్ష్యమని వెల్లడించారు.

## సొంత మహిళా ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ నేతలే తోసేశారు: మంత్రి సీతక్క సంచలన ఆరోపణ

- అసెంబ్లీ ఘటన వివాదంలో కొత్త కోణం
- సొంత పార్టీ మహిళా ఎమ్మెల్యేలను తోసేశారంటూ బీఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఆరోపణ



సీతక్క విడుదల చేసినవి మార్ఫింగ్ ఫొటోలంటూ బీఆర్ఎస్ ఎదురుదాడి తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల్లో బుధవారం మరో కీలక మలుపు చోటుచేసుకుంది.

# వినాయక చవితి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

## దేవరకొండలో శాంతి సమావేశం

దేవరకొండ నీలగిరి వార్త

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శాంతి సమావేశం సబ్ కలెక్టర్ కరోలిన్ బుధవారం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు సంఘాల నాయకులు మండల నిర్వాహకులు హాజరయ్యారు సబ్ కలెక్టర్ కరోలిన్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో శాంతిభద్రతలకు విఘాతం కలవకుండా అన్ని మతాలను గౌరవిస్తూ వినాయక చవితిని జరుపుకోవాలని సూచించారు వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులతో ఏర్పాట్ల పర్యవేక్షణను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పీస్ కమిటీలో రాజకీయ నాయకులు మాట్లాడుతూ నిమజ్జనం వద్ద విద్యుత్తు లైట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు రోడ్ల వెంట వేలాడే విద్యుత్ వైర్లను తొలగించాలని రోడ్లకు ఇరువైపులా మట్టిని పోయాలని సూచించారు. వివిధ మతాలకు సంబంధించిన నాయకులు మాట్లాడుతూ పండగలను ఏ మతం వారైనా ఇతర మతాలను గౌరవిస్తూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు సిఐ వెంకట్ రెడ్డి తహసిల్దార్ సంజీవ్ కుమార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జిగా జరుపుల లక్ష్మీ తిరుపతి నియామకం

**రెండవసారి నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి**

**అభినందనలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**

దేవరకొండ నీలగిరి వార్త

యువజన కాంగ్రెస్ బలోపేతం కోసం ఆహర్నిశలు కృషిచేసి రెండవ పర్యాయం నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జిగా డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామానికి చెందిన జరుపుల లక్ష్మి తిరుపతిని నియామకం చేసినట్లు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు తనకు మరొక మారు యువజన కాంగ్రెస్ నాగర్కర్నూల్ జిల్లా ఇన్చార్జిగా ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జీ గా నియమితులైన జరుపుల లక్ష్మీ-తిరుపతి మాట్లాడుతూ నా నియామకానికి సహరించిన యూత్



కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ ఖలీద్ కి, రాష్ట్ర కో ఇన్చార్జి రోహిణి కి, భవ్య కి ధన్యవాదాలు. నా నియమానికికి సహకరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.



TELANGANA PRADESH YOUTH CONGRESS

Office: 31, Gandhi Bhavan, Nampally, Hyderabad-500001 | Mobile: +91 94572 69999 | Email: shivcharan11@gmail.com

**Jakkidi Shiva Charan Reddy**
State President

| DISTRICT | GENERAL SECRETARIES | SECRETARIES |
|---|---|---|
| ADILABAD | | VINOD ERRAMSHETTY |
| BHADRADRI KOTHAGUDEM | CH SAGAR | JERRIPOTHULA NAGA ANJANI KUMAR |
| JAYASHANKAR BHUPALPALLE | MAHIPAL ORUGANTI | |
| GADWAL | | KRISHNA HARSHAVARDHAN REDDY &VANGA BHASKER GOUD |
| KAMAREDDY | MOHAMMED ABDUL AMER (AJJU) | INDRASENAREDDY PATLOLLA |
| KARIMNAGAR | PUTTA GIRISH KUMAR GOUD | YASHWANTH KOTHAKURMA |
| MAHABUBABAD | ALUVALA KARTHIK | ASHWIN AK |
| MAHABUBNAGAR | [illegible] | |
| NAGARKURNOOL | JARUPULA LAXMI | |
| NIRMAL | NARALA NIHAR | |
| NIZAMABAD | AMRUTHA SUDDU | |
| RANGAREDDY | RAMA CHANDRA REDDY YARAMALA | |
| SANGAREDDY | SHAIK QIZAR | J RAMYA KRISHNA |
| WANAPARTHY | SUKANYA | |
| NALGONDA | GURRAM SHYAM CHARAN REDDY | |
| KHAMMAM | VENKATESH BHUKYA | |
| JANGAON | CHANDRIKA DUBBAKA | |
| ASIFABAD | ALMAS KHAN MOHAMMED | |

(Jakkidi Shiva Charan Reddy)
President, Telangana Youth Congress

@JakkidiShivaIYC | Jakkidi Shiva Charan Reddy | jakkidishivacharanreddyiyc
Residence: L.B Nagar, Ranga Reddy dist, Telangana

# నాన్న యాదిలో

## కీర్తిశేషులు పగిడిమర్రి మల్లయ్య (మల్లప్ప) చిరస్మనీయుడు

## నభూతో నా భవిష్యత్తు అన్న రీతిలో జరిపిన 50వ వర్ధంతి

## నీవిచ్చిన ఈ జన్మ రుణం తీర్చుకోలేం




దేవరకొండ నీలగిరి వార్త

కానీ పెంచి పెద్ద చేసిన తండ్రి రుణం ఎన్ని జన్మలైనా తీర్చుకోలేము అలాంటి తండ్రి గతించిన ఆయన జ్ఞాపకాలు ఆయన నడిపించిన మార్గంలో నడుస్తూ నాన్న మళ్లీ నీవు మాకోసం పుట్టాలి అది నీ కడుపులోనే మేము సైతం పుట్టాలి అంటూ కీర్తిశేషులు పగిడిమర్రి మల్లయ్య మల్లప్ప కుమారులు కోడళ్ళు కుమార్తెలు అల్లుళ్లు మనవళ్ళు మనవరాలు బంధువులు బంధుమిత్రులు స్మరించుకుంటూ వర్ధంతిని కనివిని ఎరగని రీతిలో బుధవారం హైదరాబాదులో నిర్వహించారు. ఈ వేదిక ఒక వర్ధంతి అయివున్నప్పటికీ ఆయన ఎనిమిది మంది సంతానంతో తన కుటుంబాన్ని తీర్చిదిద్దడంలో పోషించిన పాత్ర అమోఘం అద్భుతం అందుకేనేమో ఆ కని పెంచిన కుమారులు తండ్రి రుణం తీర్చుకోలేమంటూ కన్నీటిని దిగమింగుకుంటూ తండ్రి లేని జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ నాన్న యాదిలో అంటూ ఓ విన్నుతమైనటువంటి కార్యక్రమాన్ని చేపట్టారు.

### నాన్న నీవు భౌతికంగా దూరమయ్యావు! మా హృదయాలలో చిరస్థాయిగా ఉంటావు

సమాజంలో విలువలు జ్ఞాపకాలను మరచిపోతున్న సందర్భంలో తండ్రి జ్ఞాపకాలను అర్ధ శతాబ్దంగా కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం వర్ధంతికి వేద బ్రాహ్మణులను ఆహ్వానించి ఇష్ట దైవాలకు పూజలు నిర్వహించి దానధర్మాలు చేస్తూ ఆత్మకు శాంతి చేకూర్చడమే తమ కర్తవ్యం గా 50 ఏళ్లుగా కొనసాగిస్తున్నారు. దేవరకొండకు పట్టణానికి చెందిన కీర్తిశేషులు పగిడిమర్రి మల్లయ్య మల్లప్ప కుమారులు పగిడిమర్రి గురునాథం పగిడిమర్రి విశ్వం.

### పితృదేవతలే ప్రత్యక్ష దైవాలు

దేవరకొండ పట్టణానికి చెందిన పగిడిమర్రి గురునాథం పగిడిమర్రి విశ్వం నేతృత్వంలో నాన్న యాదిలో 50 సంవత్సరాల వర్ధంతి కార్యక్రమం తరతరాలకు గుర్తుకు ఉండే విధంగా భవిష్యత్తు తరాల కుటుంబీకులను ముందు తరాలు ఆదర్శంగా తీసుకోవాలంటూ జరిపినటువంటి ఈ వేదిక వర్ధంతి కార్యక్రమం ఎందరినో ఆలోచింప చేస్తుందని అనడంలో సందేహం లేదు. సనాతన ధర్మంలో సైతం మాతృదేవోభవ పితృదేవోభవ అన్నారు. తల్లిదండ్రులను పూజించాలని, కర్మఫలంగా గతించిన వారి( స్మరణ) మరువ వద్దంటూ... వీరు నేర్చుకున్న విద్య సంస్కారం నేడు నాన్నయాదిలో కార్యక్రమాన్ని నడిపించిందని విజ్ఞానవంతులు మేధావులు కుటుంబీకులు సైతం అభిప్రాయపడుతున్నారు.

### తరతరాలకు దిక్సూచిగా నాన్నయాది వర్ధంతి

ఎనిమిది మంది సంతానం తో కుటుంబ పోషణ చదువులతోపాటు మంచి సాంప్రదాయాలను నేర్పించి ప్రయోజకులను చేస్తూ నేడు ఒక పెద్ద కుటుంబం గా తీర్చిదిద్దిన ఆయన నిజంగా చిరస్మనీయుడు.పగిడిమర్రి మల్లయ్య ( మల్లప్ప) సేవలను కొనియాడిన స్నేహితులు బంధువులుపలువురుమనిషి మరణించిన తర్వాత ఆయన సేవలను కొనియాడినప్పుడు మాత్రమే అతని యొక్క గొప్పతనం బయటికి వస్తుంది మల్లప్ప లాంటి వ్యక్తి నేటి తరంలో చాలా అరుదుగా ఉంటారని ఆయన తన ఇల్లును ప్రజాసేవకు అంకితం చేస్తూ ఆ రోజుల్లో పట్వారి వ్యవస్థకు మార్గదర్శిగా కమ్యూనిస్టు భావాలు కలిగినటువంటి మల్లప్ప ప్రతినిత్యం పోరాటపటిమా పేదల పట్ల ప్రేమ ఇవన్నీ కలిసి ఆయనను ఒక లిమహా మనిషిగా దేవరకొండ నియోజకవర్గానికి సుపరిచితులు. మునగాల కొండలరావు దేవరకొండ గాంధీతో ఆయనకున్న చనువు స్నేహం పల్ల పర్వత రెడ్డి ఎన్నికల్లో గెలవడానికి ప్రధాన భూమిక పోషించిన రోజులు అసమాన్యమైనవి కావు. తాను ఒక కొవ్వొత్తిలా ఇతరులకు వెలుతురు ఇవ్వడం కోసం తాను తాను ఆహుతి అవుతున్న... జనం గుండెల గుండెల్లో గూడు కట్టుకున్నారు. బీద బీడు అనగారిన వర్గాల కోసం ఆయన ఆ రోజుల్లోనే తానున్నానని నిలిచిన మధురమైన జ్ఞాపకాలను వేదిక పంచుకుంది.

### కీర్తిశేషులు పగిడిమర్రి మల్లప్ప విప్లవ ఆరని జ్యోతి

మల్లప్పతో (గడిపిన) గుర్తుకొచ్చిన జ్ఞాపకాలను పంచుకున్న స్నేహితులు

### లయన్ సముద్రాల ధనంజయ

మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్ల వెంకట్రెడ్డి పగిడిమర్రి మల్లప్ప లాంటి వ్యక్తులు నేటి సమాజానికి ఆదర్శ ఆదర్శప్రాయుడని అభిప్రాయపడ్డారు. ఆయన జీవితం తెల్ల కాగితం అని జనం కోసం తాను తన ఇంటిని అన్నదాన శరణాలయంగా మార్చారని నేటి కమ్యూనిస్టు నాయకులకు ఆయన ఒక దిక్సూచి అని అన్నారు. సముద్రాల ధనంజయ మాట్లాడుతూ ఎంతోమంది పుడుతూ ఉంటారు గిడుతూ ఉంటారు అందులో పగిడిమర్రి మల్లయ్య లాంటి వ్యక్తి ఎన్ని తరాలు ఎత్తిన అతనిలాంటి వ్యక్తులు మళ్లీ పుట్టారని భావోద్వేగంతో పేర్కొన్నారు.

### తన తండ్రి దీవెనలే తన కుటుంబాన్ని తీర్చిదిద్దాయి

పగిడిమర్రి మల్లయ్య మల్లప్ప తన తండ్రి తనకుజన్మలు ఇచ్చారు. ఈ జన్మ ఈ దేహం తన తండ్రి బిక్ష అని తాను తనకు తానుగా నిలబడడంతో పాటు తన కుటుంబాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దడానికి తన తండ్రి ఆశీస్సులే కారణమని ఈరోజు తన స్నేహితులతో కుటుంబ సభ్యులతో జరిపినటువంటి నాన్న యాది నా జీవితంలో నా ఊపిరి ఉన్నంతవరకు జ్ఞాపకాలను స్మరించుకుంటూ జీవిస్తానని అన్నారు.

### వసుదైన కుటుంబం

కీర్తిశేషులు పగిడిమర్రి మల్లప్ప కుటుంబం నేడు ఒక వసుదైన కుటుంబంగా రూపాంతరం చెందింది సుమారు 150 మంది కుటుంబ సభ్యులతో నేడు అలలారుతుంది మనవళ్ళు మనవరాలు ముని మనవాళ్లు తో ఆనందంగా గడుపుతూ ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గడిపారు .ఇది ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అంటున్నారు.

# బచ్పన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

దేవరకొండ నీలగిరి వార్త

ఉపాధ్యాయ వృత్తి లో పనిచేస్తూ ఉత్తమ విద్యార్థులను కీర్తి దిద్దేది గురువేనని ఉపాధ్యాయులను సన్మానించుకోవడం ప్రతి ఒక్కరి విధి అని లయన్స్ క్లబ్ ఎం జె ఎఫ్ 320 ఈ నల్గొండ గవర్నర్ లయన్ కె.వి.ప్రసాద్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని బచ్పన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు .అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయినీలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్ కె వి ప్రసాద్ గార్లపాటి జితేందర్ ,కుంచకూరి యాదయ్య, లతోపాటు హయత్ నగర్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ లను పాఠశాల చైర్మన్ ఇల్లందుల శ్రవణ్ మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్యలు శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల యొక్క జీవితాలను తీర్చిదిద్దేది తరగతి అని అన్నారు . తాము సైతం విద్యార్థి దశ నుండే వచ్చామని నేడు పోటీ ప్రపంచంలో మెరుగైన విద్యను పొందేందుకు విద్యార్థులు పోటీ పడాలని తెలిపారు. ఉపాధ్యాయుల బోధనలో విద్యార్థులు తమకు తాముగా మంచి జీవితాన్ని ఎంచుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండారు నిచ్చెల, లయన్స్ క్లబ్ సెక్రటరీ కాశిరెడ్డి రవీందర్ రెడ్డి ,కోశాధికారి చిలుకూరి కాశీనాథ్ ,తదితరులు పాల్గొన్నారు.







# ఏ డి ఈ ని సన్మానించిన ఐ ఎన్ టి యు సి 327

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఏ డి ఈ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎన్ శ్రీనివాస్ రెడ్డిని బుధవారం దేవరకొండలోని కార్యాలయంలోఏఐటిసి జిల్లా సెక్రెటరీ నిరంజన్ అలీ ఆధ్వర్యంలో పుష్పగుచ్చాన్ని అందించి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ విద్యుత్తు రంగ అభివృద్ధి కోసం కార్యాలయ సిబ్బంది లైన్మెన్లు ఫోర్ మెన్లు లైన్ ఇన్స్పెక్టర్లు లైన్మెన్ లతో మరింత అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని చెప్పారు.



# రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు





## ప్రజల పక్షాన నిలిచిన కాళోజీ గొంతుక ఎప్పటికీ స్ఫూర్తిదాయకం: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

నీలగిరి వార్త

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణ రావు 112వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ, తెలంగాణ యాస, భాషలో సామాజిక అంశాలను తన రచనల ద్వారా ప్రజలకు చేరువ చేసి, వారిలో చైతన్యం కలిగించిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. కాళోజీ కేవలం కవి మాత్రమే కాకుండా, సామాన్య ప్రజల సమస్యలను తన రచనల ద్వారా బలంగా వినిపించిన ప్రజా గొంతుకగా నిలిచారని తెలిపారు. సామాన్యుడి భాషలో సామాన్యుడి జీవితాన్ని, సమస్యలను ప్రతిబింబిస్తూ సామాజిక అన్యాయం, అసమానతలు, దోపిడీ, నిరంకుశత్వాన్ని ప్రశ్నించే చైతన్యాన్ని కాళోజీ తన రచనల ద్వారా కలిగించారని పేర్కొన్నారు."నా గొడవ" వంటి రచనలు ఆయన ప్రజా చైతన్యానికి ప్రతీకలుగా నిలిచాయని తెలిపారు.ప్రజా సేవ, సాహిత్యం, సామాజిక చైతన్యానికి కాళోజీ చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనను పద్మవిభూషణ్ పురస్కారంతో సత్కరించిందని సీపీ తెలిపారు .కాళోజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల సమస్యలను ఓపికగా వినడం, ు అండగా నిలవడం, విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధతతో వ్యవ హరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని సీపీ పేర్కొన్నారు.ప్రజల కోసం ప్రశ్నించిన కాళోజీ కలం మనకు స్ఫూర్తి అయితే, ప్రజల భద్రత కోసం పనిచేసే మన యూనిఫామ్ ప్రజలకు నమ్మకానికి ప్రతీకగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు మరింత చేరువగా, బాధ్యతాయుతంగా, మానవీయ దృక్పథంతో పోలీసింగ్ అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమ ంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ఏవో శ్రీనివాస్,ఏఆర్ ఏసీపీ ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు భీమేశ్, శ్రీనివాస్,ఆర్ఐలు శేఖర్,రమేష్,సీసీ సందీప్, ఆర్ఎస్ఐలు ప్రవీణ్, శివ తదితర పోలీస్ అధికారు లు,సిబ్బంది పాల్గొని కాళోజీ చిత్రపటా నికి నివాళు లర్పించారు.

# కరీంనగర్‌లో ఘనంగా అస్మిత ఖేలో ఇండియా రగ్బీ టోర్నమెంట్ ప్రారంభించిన

## నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

నీలగిరి వార్త

యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు బాలికలను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు నిర్వహించిన అస్మిత ఖేలో ఇండియా సిటీ లెవల్ రగ్బీ టోర్నమెంట్ కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా జరిగింది. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఖేలో ఇండియా-- అస్మిత వంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని యువ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. రగ్బీ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ జిల్లా చేస్తున్న కృషిని మేయర్ అభినందించారు. టోర్నమెంట్‌లో వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు,




ముఖ్యంగా బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో రగ్బీ అసోసియేషన్ ప్రతినిధులు శివకృష్ణ, రామకృష్ణ, అజయ్, హనుమంతు, మహిపాల్, వెంకటేశ్వర్లు, శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

# నాయుడు కుంట శుభ్రతపై మున్సిపల్ కమిషనర్‌కు కర్నే రవి ఫిర్యాదు







## బతుకమ్మ వేడుకలకు ముందే చెత్త, గుర్రపుడెక్క తొలగించి సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి

నీలగిరి వార్త

రాబోయే బతుకమ్మ పండుగను దృష్టిలో ఉంచుకుని మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని నాయుడు కుంటను తక్షణమే శుభ్రపరిచి, మహిళలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి కోరారు .ఈ మేరకు ఆయన బుధవారం మణుగూరు పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు నాయుడు కుంట వద్దకు చేరుకుని బతుకమ్మలను నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.అయితే ప్రస్తుతం నాయుడు కుంట పరిసరాలు, చెరువు గట్టు వద్ద చెత్తాచెదా రం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయా యని, చెరువు నీటిలో నాచు, గుర్రపుడెక్క, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో బతుకమ్మ నిమజ్జనం కోసం వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు.పారిశుధ్య సమస్యతో పాటు చెరువు వద్ద భద్రతాపరమైన ఇబ్బందులు కూడా తలెత్తే అవకాశం ఉన్నందున అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కర్నే రవి కోరారు. పండుగకు ముందే చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తొలగించి, చెరువులోని గుర్రపుడెక్క, నాచు, పిచ్చి మొక్కలను తొలగించిశుభ్రపరచాలని విజ్ఞప్తి చేశారు.అలాగే బతుకమ్మ నిమజ్జన ప్రాంతంలో తగిన లైటింగ్, భద్రతా ఏర్పాట్లు చేపట్టి మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. బతుక మ్మ పండుగకు ముందుగానే ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టి నాయుడు కుంటను నిమజ్జనాలకు అనువుగా సిద్ధం చేయాలని కర్నే రవి మున్సిపల్ అధికారులను కోరారు.

# వరకొండ పురపాలక లో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ గర్వించదగిన ప్రజా కవి స్వాతంత్ర సమరయోధుడు నేటి తరానికి స్ఫూర్తిదాయకమైనటువంటి వ్యక్తి శ్రీ కాళోజి నారాయణరావు అని దేవరకొండ కమిషనర్ రామదుర్గా రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా ఉద్యమాల స్ఫూర్తిదాతశ్రీ కాళోజీ నారాయణరావు జయంతి పురస్కరించుకొని బుధవారం పురపాలక సంఘం, దేవరకొండ నందు మునిసిపల్ చైర్మన్ పున్న శైలజ చేతుల మీదుగా పూలమాల వేసి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ రామదుర్గా రెడ్డి, కౌన్సిలర్లు, మునిసిపల్ అధికారులు మరియు నాయకులు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు



# దేవరకొండ నూతన విద్యుత్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఏడీఈ గా నారాయణ శ్రీనివాస్ రెడ్డి

## పదవి బాధ్యతలు స్వీకరించిన ఏడీఈ శ్రీనివాసరెడ్డి

దేవరకొండ నీలగిరి వార్త




దేవరకొండ విద్యుత్తు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఏడీఈ గా నారాయణ శ్రీనివాస్ రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మిర్యాలగూడ లో ఏఈ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై దేవరకొండకు వచ్చిన ఆయనను కార్యాలయ అధికారులు సిబ్బంది స్వాగతం పలికారు. గతంలో పనిచేసిన ఏడి ఈ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడడంతో ఆరు నెలలుగా ఖాళీగా ఈ స్థానంలో ఆయన నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను కాంట్రాక్టర్లు యూనియన్ నాయకులు కలిసి పుష్పగుచ్చానందించి స్వాగతం పలికారు. ఏ డి ఈ మాట్లాడుతూ దేవరకొండ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.

# ఎన్ఆర్ఐ టిడిపి అధ్యక్షునీగా ఎన్నికైన పిల్లి గురురాజు కు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం, సెప్టెంబర్ 9 నీలగిరి వార్త

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గ్లోబల్ ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షునీగా బాధ్యతలు స్వీకరించిన డా.పిల్లి గురురాజు కు మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, వారి సతీమణి శ్రీమతి ఎన్.యశోదమ్మ, యువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి, రాఘవేంద్ర స్వామి ఆశీస్సులతో గ్లోబల్ స్థాయిలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న డాక్టర్ గురురాజ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



# శాతవాహన విశ్వవిద్యాలయంలో అధునాతన యూనివర్సిటీ జిమ్నాసియం ప్రారంభించిన

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

నీలగిరి వార్త

శాతవాహన విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన అధునాతన యూనివర్సిటీ జిమ్నాసియంను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ సారథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి జిమ్‌ను విద్యార్థులకు అంకితం చేశారు. అనంతరం నూతన వ్యాయామ పరికరాలను పరిశీలించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్, ఓఎస్డీ డా. హరికాంత్, పరీక్షల నియంత్రణ అధికారి డా. సురేష్ కుమార్, కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వినాయక మండపాల లడ్డు ప్రసాదం తయారీ పూజ కార్యక్రమం నిర్వహించిన బీజేపీ నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రతి సంవత్సరం లాగానే కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని వినాయక మండపాలకు అందజేసే లడ్డు ప్రసాదం తయారీ పూజా కార్యక్రమం నేడు పట్టణంలోని 25 వ వార్డులో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ గత 9సంవత్సరాలుగా ఏళ్లుగా కామారెడ్డి నియోజకవర్గ పరిధిలో వినాయక చవితి సందర్భంగా వినాయకుడిని ప్రతిష్టించే వినాయక మండపాలకు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి క్రమం తప్పకుండా ఇచ్చే లడ్డు ప్రసాదం ఈ సంవత్సరం కూడా ఇవ్వడం జరుగుతుందని యువకులు, పెద్దలు, పిల్లలు అందరూ తప్పక భక్తి భావం తో వినాయకుణ్ణి కొలిచి ప్రశాంతంగా నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకోవాలని సూచించారు. వినాయక మండపాలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న స్థానిక బీజేపీ నాయకులకు సంప్రదిస్తే పరిష్కరించే ప్రయత్నం చేస్తామని అన్నారు.







## కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలో బహుముఖ ప్రజ్ఞాశాలి, హైదరాబాద్ మాజీ మేయర్,ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,రచయిత కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు మరియు ప్రముఖులు మాట్లాడుతూ, హైదరాబాద్ నగర అభివృద్ధికి మరియు సమాజ శ్రేయస్సుకు కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. హైదరాబాద్ నగర మేయర్‌గా బాధ్యతలు నిర్వహించిన కాలంలో నగరాభివృద్ధికి, ప్రజారోగ్యానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. హైదరాబాద్ చరిత్ర మరియు సంస్కృతిపై ఆయన రాసిన 'పిక్టోరియల్ హైదరాబాద్' గ్రంథం నేటికీ నగర సమగ్ర చరిత్రకు అత్యుత్తమ ప్రామాణిక గ్రంథంగా నిలిచిందన్నారు. విద్య, సామాజిక చైతన్యం మరియు బహుజనుల హక్కుల కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్,బిసి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, బట్టు విఠల్,పిట్ల శంకర్,రమేష్,రాంచంద్రం, బాలరాజు,నర్సింలు, స్వామి,నితీన్,రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి జయంతి వేడుకలు.

**నీలగిరి వార్త**

. కమాన్ పూర్ తహసిల్ దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో కాళోజి119 జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. తహసీల్ కార్యాలయంలో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సాదినేని ప్రియాంక ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ముందుగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ ఐ స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ వంశీ, ఏపీవో లావణ్య, గ్రామ కార్యదర్శులు రామ్మోహన్, అమీనా, ఝాన్సీ, గుమ్మడి సదయ్య, రాము, అలాగే తహసిల్దార్ కార్యాలయపు సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ సముద్రాల కిరణ్ కుమార్, రాము, జి పి ఓ లు జ్యోతి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు నాణ్యమైన సేవలు అందించాలి

**నీలగిరి వార్త**

హుజురాబాద్ మండల కేంద్రంలోని రైతులకు నాణ్యమైన సేవలు అందించాలని అగ్రిమాల్ యాజమాన్యాన్ని కోరారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. హుజురాబాద్ పట్టణంలోని డిపో క్రాస్ వద్ద హుజూరాబాద్ అగ్రిమాల్ ఫెర్టిలైజర్ షాపును కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. రైతులకు సంబంధించిన విషయంలో అన్ని సేవలను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,పట్టణ సీఐ కరుణాకర్,పట్టణ,మండల అధ్యక్షులు,మహిళ అధ్యక్షురాల్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.




# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి






## నిరుద్యోగ యువతకు కలెక్టర్ భవేష్ మిశ్రా పిలుపు

### పోలీస్ ఉద్యోగార్థుల ప్రీ రిక్రూట్ మెంట్ శిక్షణ శిబిరం సందర్శన

**నీలగిరి వార్త**



పోలీసు శాఖలో పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన దృష్ట్యా నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. పోలీస్ శాఖలో ఎస్.ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులలో సుమారు 200 మందిని ఎంపిక చేసి, జిల్లా యంత్రాంగం తోడ్పాటుతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రీ-రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ఏర్పాటు చేశారు. ఉద్యోగార్థులకు భోజన వసతిని సమకూరుస్తూ రెండు నెలల పాటు నిష్ణాతులచే థియరీ, దేహదారుఢ్య పరీక్షలలో ఉత్తమ ప్రతిభ చాటేలా శిక్షణ అందిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన భాగ్యకిరణ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు , నిపుణులచే అభ్యర్థులకు మెళకువలు నేర్పిస్తూ, అన్ని విధాలుగా సన్నద్ధం చేసేలా చర్యలు తీసుకున్నారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో కొనసాగుతున్న ప్రీ రిక్రూట్ మెంట్ శిక్షణ శిబిరాన్ని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యతో కలిసి కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా అభ్యర్థులకు విలువైన సలహాలు, సూచనలు అందించారు. రీజనింగ్ ఎబిలిటీ, ఆంగ్లం, గణితం అంశాలలో ఎక్కువ మార్కులు సాధించడానికి పాటించాల్సిన పద్ధతుల గురించి మెళకువలు తెలియజేశారు. ఉద్యోగార్థులకు తానే స్వయంగా నైపుణ్య సామర్థ్య పరీక్షలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగాలకు విపరీతమైన పోటీ నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో ఏకాగ్రత, పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తేనే కొలువు సాధించగల్గుతారని సూచించారు. గమ్యాన్ని చేరుకునే వరకు నిరంతర ప్రయత్నాన్ని కొనసాగిస్తూ ధృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశం చేశారు. ప్రపంచంలో అసాధ్యం అన్నది ఏదీ లేదని, సరైన ప్రణాళిక, కష్టపడే తత్వం, సానుకూల దృక్పథంతో కూడిన కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని ఉద్యోగార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందింపజేశారు. రెండు నెలల పాటు సెల్ ఫోన్, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని, ముందస్తు శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. అంకితభావం, పట్టుదల, ఏకాగ్రతతో చదువుతూ ఉచిత శిక్షణ తరగతులను కొలువుల సాధనకు అనుకూలంగా మలచుకోవాలని సూచించారు. అనవసర భయాలను విడనాడి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, నిరంతర సాధన ద్వారా పోలీస్ రిక్రూట్ మెంట్ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించేలా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ, హైదరాబాద్ లో అందించే కోచింగ్ కు ఏమాత్రం తక్కువ కాకుండా మరింత మెరుగైన మెటీరియల్ తో పాటు, నిష్ణాతులైన ఫ్యాకల్టీచే స్థానికంగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేయించామని చెప్పారు. ప్రీ రిక్రూట్ మెంట్ ట్రైనింగ్ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ అన్ని విధాలుగా తోడ్పాటును అందించారని జిల్లా పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం అందించడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు. అర్హత కలిగిన సమర్థవంతులైన అభ్యర్థులు పోలీస్ ఉద్యోగాలను సాధించి, ప్రజలకు సేవలందించాలనే సంకల్పంతో జిల్లా యంత్రాంగం సహకారంతో ఈ ఉచిత ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. దీని ప్రాధాన్యతను అభ్యర్థులు గుర్తెరగాలని, క్రమం తప్పకుండా తరగతులకు హాజరై, నిరంతర సాధన చేయాలని సీ.పీ సూచించారు. రెండు నెలల పాటు వినోదాలు, వేడుకలకు దూరంగా ఉండి, ఏకాగ్రతతో కృషి చేస్తే పోలీస్ శాఖలో చేరాలనే కలను సాకారం చేసుకోగల్గుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి, భాగ్యకిరణ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ భాగ్య కిరణ్, నిజామాబాద్ ఏ.సీ.పి ప్రకాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి గారిచే జారీ చేయనైనది

# పారిజాత పుష్పం -- పూజలో విశిష్టత

**నీలగిరి వార్త**

హిందూ సంప్రదాయంలో పుష్పాలకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంది. ఒక్కో పుష్పానికి ఒక్కో రంగు, గుణం, వైశాల్యం, దేవతా స్వరూపంతో అనుబంధం ఉంటుందని ఆధ్యాత్మిక విశ్వాసం. అందులో పారిజాత పుష్పానికి విశిష్టమైన స్థానం ఉందని భక్తులు విశ్వసిస్తారు. పారిజాత పుష్పాలలో తొమ్మిది రకాలు ఆధ్యాత్మిక సంప్రదాయాల్లో పారిజాతానికి వివిధ రంగులు, ఆకృతుల ఆధారంగా తొమ్మిది ఒకోయకుండా... నేలపై రాలిన పూలే...!పారిజాత పుష్పానికి సంబంజకు ఉపయోగించాలని సంప్రదాయం చెబుతుంది. పారిజాత వృక్షం తపస్సు చేసి, తన పుష్పాలను తానే సమర్పించుకునే వరాన్ని పొందిందనే పురాణ విశ్వాసం కూడా ఉంది. అందువల్ల చెట్టు నుంచి పుష్పాలను బలవంతంగా కోయకూడదనే భావన ఏర్పడిందిా స్వరూపం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆరాధనలో ఉపయోగించాలని ఆధ్యాత్మిక సంప్రదాయాలు సూచిస్తాయి. ఎరుపు రంగును తమోగుణానికి ప్రతీకగా, విష్ణువును సత్వగుణ స్వరూపుడిగా భావించే సంప్రదాయంలో ఎరుపు రంగు పారిజాతంతో విష్ణువును ఆరాధించకూడదనే విశ్వాసం కూడా కనిపిస్తుంది.

**నేలపై పడిన పువ్వు -- పారిజాతానికి మాత్రమే మినహాయింపు**



# కాళోజి సాహిత్యం ప్రజా జీవనానికి అద్దం

### ప్రజల పక్షాన నిలిచి సామాజిక న్యాయం కోసం కాళోజి చేసిన కృషి చిరస్మరణీయం: అదనపు కలెక్టర్ విక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజాకవి కాళోజి నారాయణరావు సాహిత్యం ప్రజల జీవన విధానానికి, ఆనాటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టిందని అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. కాళోజి ఆలోచనలు, రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ విక్టర్ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కాళోజి నారాయణరావు తన రచనలు, కవిత్వం ద్వారా ప్రజల సమస్యలకు బలమైన స్వరం అందించారని అన్నారు. తెలంగాణ సమాజంలో సామాజిక చైతన్యం, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించేందుకు ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. ప్రజల పక్షాన నిలిచి సామాజిక న్యాయం కోసం కాళోజి చేసిన పోరాటం, ఆయన సాహిత్య సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కాళోజి రచనల్లో సామాన్య ప్రజల జీవితం, వారి సమస్యలు, ఆకాంక్షలు ప్రతిబింబించాయని అదనపు కలెక్టర్ తెలిపారు. సమాజంలో నెలకొన్న అసమానతలపై తన రచనల ద్వారా ప్రశ్నిస్తూ, ప్రజల్లో చైతన్యం కలిగించిన మహనీయుడిగా కాళోజి నారాయణరావు నిలిచారని అన్నారు. ఆయన సాహిత్య స్ఫూర్తిని యువత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, కాళోజి నారాయణరావు ప్రజల కోసం నిరంతరం గొంతెత్తిన ప్రజాకవిగా తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పాండు, డీఎంహెచ్ఓ వెంకటేష్, ఆర్డీఓ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య, అసిస్టెంట్ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్,





వివిధ కుల సంఘాల ప్రతినిధులు సాపా శివరాములు, కొంగర వెంకటి, నాగభూషణం, ఎంబీసీ నాయకులు శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొని కాళోజి నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు.

# ఆదిభట్ల: శ్రీ చైతన్య పాఠశాలలో కాళోజీ జయంతి వేడుకలు

**హైదరాబాద్ నీలగిరి వార్త( సెప్టెంబర్ 9):**

ఆదిభట్ల శాఖ శ్రీ చైతన్య పాఠశాలలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారని దిల్సుఖ్‌నగర్ శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం మన్నె వెంకట్ రెడ్డి తెలియజేశారు.ప్రిన్సిపాల్ సతీష్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు కాళోజీ రచించిన "నా గొడవ" లోని కవితలను, తెలుగు భాష గొప్పదనాన్ని వివరిస్తూ ప్రసంగించారు. తెలుగు భాష, యాస, పలుకుబడులపై వ్యాసరచన, పద్య పఠన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. కాళోజీ నిజాం వ్యతిరేక పోరాటం, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను విద్యార్థులకు వివరించారు. అన్యాయాన్ని ఎదిరించడమే నిజమైన విద్య అని తెలిపారు.

విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆర్.ఐ రవీంద్రా రెడ్డి, అకడమిక్ కో-ఆర్డినేటర్లు పుల్లారావు, రవికుమార్, ప్రిన్సిపాల్స్ సతీష్, హుస్సేన్, వైస్ ప్రిన్సిపాల్స్ వాహిని, శేఖర్, డీన్లు మహిపాల్, సాయి కుమార్, ఏ.ఓలు వెంకటేశం గౌడ్, ఇస్మాయిల్, ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ప్రజల కోసం రామ ప్రభు ముందడుగు దెబ్బతిన్న రోడ్ల కి స్వంత నిధులతో మరమ్మత్తులు..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

సమస్య కనిపిస్తే వెనక్కి తగ్గరూ ప్రజలు ఇబ్బంది పడుతుంటే చూస్తూ ఊరుకోరూ పరిష్కారం కోసం ముందుండి పోరాడే నాయకత్వమే రామప్రభు ప్రత్యేకత ఎఫ్ సి ఐ కాలని, టి ఎన్ నగర్ , వీడియ కాలని ప్రాంతాల్లో పర్యటించిన అట్టేపల్లి రామప్రభు , అక్కడి రోడ్ల దుస్థితిని స్వయంగా పరిశీలించారు. రోడ్లు సరిగా లేక కాలనీ ప్రజలు, పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడటంతో పాటు, అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడే అంబులెన్స్‌లు సైతం వెళ్లలేని పరిస్థితి ఉండటాన్ని గుర్తించారు.ప్రజల సమస్యను చూసి కేవలం హామీ ఇచ్చి వెళ్లిపోవడం రామప్రభు విధానం కాదుప్రజలు ఇబ్బంది పడుతుంటే పరిష్కారం చూపించాల్సిందే అనే సంకల్పంతో వెంటనే స్పందించి, మోరం తీసుకువచ్చి రోడ్లపై వేయించి, రోడ్లను చదును చేయించే చర్యలు చేపట్టారు.ఇది ఒక చిన్న సమస్యకు చేసిన తాత్కాలిక సహాయం మాత్రమే కాదు ప్రజల పట్ల ఉన్న బాధ్యతను చేతల్లో చూపించిన నాయకత్వానికి నిదర్శనం. ప్రజలసమస్యలపై ప్రశ్నించడంలోనూప్రజల కోసం ముందుకు రావడంలోను అవసరమైన చోట చొరవ తీసుకోవడంలోరామప్రభు ఎప్పుడూ ముందుంటారు.పదవుల కోసం ప్రజల వద్దకు వెళ్లే నాయకత్వం కాదుప్రజల కోసం అవసరమైనప్పుడు ముందుకు వచ్చే నాయకత్వం ప్రజల సమస్య కనిపిస్తే స్పందన కాదు పరిష్కారం కావాలి.మాట ఇచ్చిన చోట ఆగరు పని పూర్తయ్యే వరకు ముందుకు సాగుతారు అని స్థానికులు ఆయన విశిష్ట సేవలను కొనియాడారు.



# బాల్య వివాహాల నిర్మూలనకు అంతర్జాతీయ గుర్తింపు..!!

**నవంబర్ 27ను అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటించిన ఐక్యరాజ్యసమితి.**

**:నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతి నిది**




బాల్య వివాహాల నిర్మూలన కోసం కొనసాగుతున్న ఉద్యమానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ప్రతి సంవత్సరం నవంబర్ 27ను బాల్య, బలవంతపు వివాహాల నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవంగా పాటించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించడాన్ని వికారాబాద్ జిల్లాలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సాధన సంస్థ స్వాగతించింది.జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ జేఆర్ సి తో కలిసి బాల్య వివాహాల నివారణకు జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సాధన సంస్థ డైరెక్టర్ డా. ఆలూరి కామేశ్వరి తెలిపారు. పాఠశాలలు, పంచాయతీలు, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు బాల్య వివాహాల ముప్పులో ఉన్న కుటుంబాలను ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానిస్తున్నామని చెప్పారు.జేఆర్ సి వ్యవస్థాపకుడు భువన్ రిభు చేపట్టిన అంతర్జాతీయ ఉద్యమానికి సియెర్రా లియోన్ సహా పలు దేశాలు మద్దతు ఇవ్వగా, సెప్టెంబర్ 4న ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని ఆమోదించింది. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని సాధన సంస్థ పిలుపునిచ్చింది.

# అంతర్రాష్ట్ర కరుడుగట్టిన దొంగ వికాస్ సింగ్ కేసులో కీలక పురోగతి





## యూపీలోని బంగారం దుకాణం నుంచి 25 తులాల బంగారం రికవరీ

## దొంగసొత్తు రిసీవర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం: వికారాబాద్ జిల్లా ఎస్పీ.స్నేహ మెహ్రా,ఐపిఎస్.

**నిలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతి నిది**



వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికంఠ నగర్ కాలనీలో 01-05-2026 రాత్రి ఓ ఇంట్లో చోరీ చేసి బంగారం నగదు అపహరించిన కేసులో అరెస్టు అయిన అంతర్రాష్ట్ర కరుడుగట్టిన దొంగ వికాస్ సింగ్ అలియాస్ తేజా సింగ్ కేసులో వికారాబాద్ జిల్లా సిసిఎస్ వికారాబాద్ టౌన్ పోలీసులు కీలక పురోగతి సాధించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐ పి యస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ అంజయ్య పర్యవేక్షణలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, వికారాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘు కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఇట్టి కేసులో ఇప్పటికే అరెస్టు అయి జైలు లో ఉంటున్న వికాస్ సింగ్‌ను పోలీసులు కోర్టు ఆదేశాల మేరకు కస్టడీలోకి తీసుకుని విచారించారు.కస్టడీ విచారణలో నిందితుడు వెల్లడించిన సమాచారంతో సీసీఎస్ పోలీసులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సుల్తాన్‌పూర్ జిల్లా కుడువర్ టౌన్‌లోని బాబా సాలిక్ రామ్ బంగారం దుకాణం నుంచి తన తల్లి లీలావతి ద్వారా గిరవు పెట్టిన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 7 కేసులు మరియు పరిగి పిఎస్ పరిధి లోని ఒక కేసు మొత్తం 8 కేసులకు సంబంధించిన సుమారు 25 తులాల బంగారాన్ని రికవరీ చేశారు.నిందితుడి విచారణలో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. చోరీ చేసిన బంగారాన్ని యూపీలోని కుడువర్ మరియు ఇతర ప్రాంతాల్లోని కొందరు బంగారం వ్యాపారులకు విక్రయించేవాడని తేలింది. అశోక్ కుమార్ సోనీ, వికాస్ అగ్రహారి తదితరుల బంగారం దుకాణాల నుంచి కూడా దొంగసొత్తును రికవరీ చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు కొనసాగుతోంది.

రిసీవర్లపై కఠిన చర్యలుదొంగసొత్తును కొనుగోలు చేసే రిసీవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. దొంగసొత్తును ప్రోత్సహించడం, కొనుగోలు చేయడం ద్వారా నేరాలకు సహకరించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ రికవరీలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, వికారాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఘు కుమార్, సిబ్బంది జయవర్ధన్, శివకుమార్, సాయప్ప, రామకృష్ణ, రాజు, శివరాజ్, వెంకటేష్, పాండురంగం పాల్గొన్నారు. అంతర్రాష్ట్ర నిందితుడిని పట్టుకుని, కస్టడీ విచారణ ద్వారా దొంగసొత్తును రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన సీసీఎస్, వికారాబాద్ టౌన్ పోలీసులను జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐ పి యస్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**

. భారత మాజీ రాష్ట్ర పతి ప్రముఖ విద్యా వేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతినీ పురస్కరించుకొని శేరిలింగంపల్లి మండల బి - స్మార్ట్ బడ్జెట్ మ్యానేజ్ మెంట్ స్కూల్స్ అధ్వర్యంలో బుధవారం రోజు మాదాపూర్ లోని సీసీ ఆర్ టి లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదాపూర్ ఎసిపి చంద్రశేఖర్ రెడ్డి హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ డా. రేవతి, స్టేట్ ప్రెసిడెంట్. శేఖర్ రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్ రావు, జిల్లా సెక్రటరీ. భరత్ కుమార్, మండల ప్రెసిడెంట్. నిజాం అలీఖాన్, సెక్రటరీ. వెంకటేష్, ట్రెజరర్. హిమబిందు, కిరణ్ కుమార్, భీష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుంట్లూరు మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో దర్నా

**హయత్ నగర్ నీలగిరి వార్త**

మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసెంబ్లీ స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం రంగారెడ్డి జిల్లా కుంట్లూర్ లో బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు కుంట్లూరు మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కుంట్లూర్ నుంచి కుంట్లూర్ చౌరస్తా వరకు మాజీ కౌన్సిలర్ లు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బారి ర్యాలిగా చౌరస్తా వరకు వచ్చి నిరసన, దర్నా కార్యక్రమం చేపట్టుతుండా హయత్ నగర్ పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీసు స్టేషనుకు తరలించారు. ఈ కార్యక్రమం లో బాటసింగారం రైతు సేవ సహకార బ్యాంక్ చైర్మన్ కొత్తపల్లి జయపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ సిద్ధంకి కృష్ణారెడ్డి, సుప్రసేనారెడ్డి పండుగల రాజు,శ్రీరాములు, పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కూటమి లో కొవ్వూరు మున్సిపల్ చైర్మన్ పదవిఎవరికి దక్కును

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : కూటమి ప్రభుత్వంలో కొవ్వూరు మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరికి దక్కనుందనే చర్చ ఇప్పుడు స్థానిక రాజకీయాల్లో ప్రధాన కేంద్రబిందువుగా మారింది. రాబోయే గోదావరి పుష్కరాల నేపథ్యంలో పట్టణాభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాల రీత్యా మున్సిపల్ చైర్మన్ పదవికి అత్యంత ప్రాధాన్యత సంతరించుకోవడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. చైర్మన్ పదవి రిజర్వేషన్ ఓసీ కేటగిరీ కింద ఖరారైతే తెలుగుదేశం పార్టీ నుంచి పలువురు నేతలు రేసులో ఉన్నారు. శ్రీరామ సొసైటీ అధ్యక్షులు, ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ సుదీర్ఘకాలంగా పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తూ వస్తున్నప్పటికీ ఇప్పటివరకు తగిన పదవి దక్కలేదని, ఈసారైనా చైర్మన్ పదవి తమను వరిస్తుందని ఆయన అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని పట్టణంలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతుండటంతో ఆయన పేరు కూడా గట్టిగా వినిపిస్తోంది. వీరితో పాటు మదిపట్ల సురేష్, సురేష్ పేరు కూడా వినిపిస్తుందిమరోవైపు కూటమి ధర్మంలో భాగంగా కొవ్వూరు ఎమ్మెల్యే స్థానం టీడీపీకి కేటాయించినందున, మున్సిపల్ చైర్మన్ పదవిని జనసేనకు కేటాయించాలనే డిమాండ్ జోరుగా సాగుతోంది. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు దేగల రాము పేరు ఈ రేసులో వినిపిస్తోంది. కూటమి పొత్తులో భాగంగా ఈ పదవి జనసేన ఖాతాలోకి వెళ్తే కనుక తమకే దక్కుతుందన్న నమ్మకంతో ఆ పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నాయి. ఇక బీజేపీ వైపు నుంచి బి.వి.వి. ముత్యాలరావు, పిల్లలమర్రి మురళీకృష్ణ తదితరులు కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారు. ఒకవేళ రిజర్వేషన్ సమీకరణాలు బీసీ వర్గానికి కేటాయించబడితే టిడిపి నుంచి రాజాన శ్రీనివాస్ అర్జిల్లి రామకృష్ణ, బీజేపీ నుంచి పిక్కి నాగేంద్ర, జనసేన నుంచి నియోజవర్గ పార్టీ ఇంచార్జ్ టీవీ




రామారావు భార్య తానేటి వెంకట శేషారత్నం రేసులో నిలిచే అవకాశం ఉంది. పరిమి హరిచరణ్ కూడా కూటమిలో ఒక పార్టీలో జాయిన్ అయ్యి చైర్మన్ కుర్చీ కోసం తెరవెనుక రాజకీయ ప్రయత్నాలు ముమ్మరం చేస్తూ విభిన్న ర్గాలతో మంతనాలు జరుపుతున్నారు. ప్రతిపక్షమైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ కుమార్తె మన్నే పద్మ, కంఠమణి రమేష్ తదితరులు కూడా అవకాశాల వేచి చూస్తున్నారు.

ఇలా ప్రధాన పార్టీల నుంచి ఎంతోమంది నాయకులు చైర్మన్ కుర్చీపై కన్నేయడంతో కొవ్వూరు రాజకీయం రసవత్తరంగా మారింది. తుది నిర్ణయం కూటమి పెద్దల ఆశీస్సులతో ఎవరిని వరిస్తుంది, లేక మరేదైనా కొత్త పేరు తెరపైకి వస్తుందనేది కాలమే నిర్ణయించనుంది.

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు కొవ్వొత్తుల నిరసన

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అప్పటి వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా కొవ్వూరు పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టాయి. కార్యాలయంలో కొవ్వొత్తులు ెలిగించి, ఆనాడు జరిగిన రాజకీయ కక్షసాధింపు చర్యలను నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ 9వ తేదీ యావత్తు దేశ చరిత్రలోనే ఒక చీకటి రోజని అభివర్ణించారు. ప్రజాక్షేత్రంలో చంద్రబాబు నాయుడి ప్రజాదరణ చూసి ఓర్వలేక, కక్షపూరిత రాజకీయాలతో అప్పట్లో అర్ధరాత్రి పూట అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలను, చట్టాలను కాలరాస్తూ వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం సాగించిన అరాచక పాలనకు ఆనాటి ఘటనే పరాకాష్ట అని విమర్శించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, కేవలం రాజకీయ దురుద్దేశంతోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఒక అగ్రనేతను జైల్లో పెట్టడం ద్వారా తెలుగు ప్రజల గొంతు నొక్కాలని చూశారని ఎమ్మెల్యే అన్నారు. అయితే ప్రజల ఆశీస్సులు, అంకితభావంతో కూడిన పోరాటం ముందు ఆ పాలన నిలవలేకపోయిందని, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఆ ప్రభుత్వానికి తగిన శాస్తి జరిగిందని గుర్తుచేశారు. ఈ చీకటి రోజును, కక్షసాధింపు రాజకీయాలను రాష్ట్ర




ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని ఆయన స్పష్టం చేశారు. నేడు కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం మళ్లీ గాడిన పడి సంక్షేమం, అభివృద్ధి తో ముందుకువెళ్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, సూరపనేని చిన్ని పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# పెద్దకడబూరులో ఘనంగా కూటమి ప్రభుత్వ "ఇంటింటి ప్రచారం"

## సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించిన మండల ప్రధాన కార్యదర్శి వాల్మీకి రామాంజనేయులు

పెద్దకడబూరు:మండల పరిధిలోని పెద్దకడబూరు గ్రామంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజాబాహుళ్యంలోకి తీసుకువెళ్లేందుకు విస్తృత "ఇంటింటి ప్రచారం" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వాల్మీకి రామాంజనేయులు పాల్గొని, నియోజకవర్గ మరియు మండల స్థాయి నాయకులతో కలసి ప్రతి ఇంటికీ వెళ్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ విజయాలను వివరంగా ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా వాల్మీకి రామాంజనేయులు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి మరియు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసిందని స్పష్టం చేశారు. కరపత్రాల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కీలక పథకాలను ప్రజలకు పూసగుచ్చినట్లు వివరించారు. ప్రజలకు వివరించిన ముఖ్యమైన సంక్షేమ పథకాలు:సామాజిక భద్రత పింఛన్లు ప్రతి నెలా పెన్షన్ మొత్తాన్ని పెంచి రూ. 4,000, రూ. 6,000, రూ. 10,000 మరియు రూ. 15,000 చొప్పున లబ్ధిదారుల ఇళ్ల వద్దకే అందిస్తున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమం (అన్నదాత సుఖీభవ): ప్రతీ రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం అందించడమే కాకుండా, 90% సబ్సిడీపై డ్రిప్ పరికరాలు, వ్యవసాయ యంత్రాలను అందిస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం: ఇంట్లో చదువుకునే ప్రతి విద్యార్థికి ఏటా రూ. 15,000 ఆర్థిక ప్రోత్సాహకం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దీపం–2 ఉచిత బస్సు ప్రయాణం: ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, అలాగే 'స్త్రీ శక్తి' కింద మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించామని వివరించారు. పేదలకు ఆహారం ఇళ్లు:



269 అన్నా క్యాంటీన్ల ద్వారా రూ. 5 కే నాణ్యమైన భోజనం మరియు పేదలకు 5 లక్షల ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. వృత్తిదారులకు చేయూత: చేనేతలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆటో డ్రైవర్లకు ఏటా రూ. 15,000, మత్స్యకారులకు ఏటా రూ. 20,000 సాయం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ ఫలాల గురించి వివరిస్తున్న క్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు, పెద్దలు కూటమి ప్రభుత్వం చేపడుతున్న పనులపై హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కూడా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా మండలాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని రామాంజనేయులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గవి గట్టు మల్లికార్జున ,నాయకులు ఏసేపు ,బొగ్గుల నరసన్న, తలారి అంజి ,వెంకటేష్, విజయ్ కుమార్ ,స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ రోజే వైసీపీ పతనానికి ముహూర్తం!

పెద్దకడబూరు (కర్నూలు జిల్లా):



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టుతోనే వైకాపా రాక్షస పాలన పతనానికి బలమైన పునాది పడిందని టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి ఎన్. రమాకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పెద్దకడబూరు మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీమతి నరవ శశిరేఖ గారి సమక్షంలో "నిజం గెలిచింది" కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ, ఆయన సాధించిన చారిత్రాత్మక విజయాన్ని స్మరించుకుంటూ వందలాది మంది నేతలు, కార్యకర్తలు కొవ్వొత్తులు వెలిగించి నిరసన జ్వాలలతో హోరెత్తించారు. అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు:ఈ సందర్భంగా ఎన్. రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు:చారిత్రాత్మక ఘట్టం: 2023 సెప్టెంబర్ 9న స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో కల్పిత ఆరోపణలు మోపి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి, 53 రోజుల పాటు రాజమండ్రి జైలులో నిర్బంధించి వైకాపా తీవ్ర అన్యాయానికి ఒడిగట్టింది. తిరుగులేని పోరాటం: ఆ క్లిష్ట సమయంలో మంత్రాలయం నియోజకవర్గంలో అప్పటి టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి గారి నేతృత్వంలో శ్రేణులన్నీ కంటిమీద కునుకు లేకుండా వీరోచితంగా నిరసనలు చేపట్టాయి. ప్రజల ఘన తీర్పు: అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేనట్టే.. చంద్రబాబుపై కుట్రలను ప్రజలు సహించలేదు. 2024 ఎన్నికల్లో వైకాపాకు కోలుకోలేని పాఠం చెప్పి కూటమికి చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారు. అభివృద్ధి బాటలో ఆంధ్రప్రదేశ్: నేడు చంద్రబాబు గారి సారథ్యంలో రాష్ట్రం వ్యవసాయం, సంక్షేమం, విద్య, ఉద్యోగాలు, పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాల్లో పరుగులు తీస్తోంది. కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలు:పార్టీ కోసం కష్టపడి, కష్టకాలంలో జెండా మోసిన ప్రతి నిజమైన కార్యకర్తకు, నాయకుడికి తగిన గుర్తింపు, న్యాయం అందించడమే ధ్యేయంగా రాష్ట్ర, జిల్లా నాయకత్వాలు పనిచేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు, కల్లుకుంట దొడ్డి మేకల, జాలవాడి, రంగాపురం, తారాపురం, చిన్నకడబూరు తదితర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో టీడీపీ నేతలు, శ్రేణులు, వీరాభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికుల నిరసన

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మెరక వీధి వాటర్ ట్యాంక్ మెయిన్ రోడ్డులో ప్రయాణం ప్రాణసంకటంగా మారుతోందని, వెంటనే అక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని బుధవారం స్థానికులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ బొంత శ్యామ్ రవి ప్రకాష్ మాట్లాడుతూ మాట్లాడుతూ కొవ్వూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై నిత్యం ఎంతోమంది స్థానికులు రోడ్డు దాటుతుంటారని, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు వృద్ధులు అనేక ఇబ్బందులు పడుతున్నారని . గతంలో ఇక్కడ స్పీడ్ బ్రేకర్లు ఉన్నప్పటికీ, మెటల్, ఇసుక లారీలతో పాటు భారీ వాహనాలు అధిక బరువుతో నిత్యం తిరగడం వల్ల అవి పూర్తిగా కుంగిపోయి రోడ్డుతో కలిసిపోయాయని తెలిపారు. దీనివల్ల వాహనాలు ఎలాంటి నియంత్రణ లేకుండా అతివేగంగా దూసుకుపోతూ తరచూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతం కాబట్టి స్పీడ్ బ్రేకర్లు వెంటనే ఏర్పాటు ప్రజల ప్రాణాలను కాపాడే రక్షణ కవచాలని ఆయన గుర్తుచేశారు. చిన్నారులకు రోడ్డు భద్రతపై పూర్తి అవగాహన ఉండదు కాబట్టి వాహనాల వేగం నెమ్మదిగా ఉండేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. ఇసుక, మెటల్ వంటి లోడ్లతో తిరిగే భారీ టిప్పర్లు రోడ్లను దెబ్బతీయడమే కాకుండా సాధారణ స్పీడ్ బ్రేకర్లను చదును చేస్తున్నందున, ఇలాంటి రద్దీ ప్రాంతాల్లో నాణ్యమైన మెటీరియల్ తో పటిష్టమైన బ్రేకర్లు నిర్మించాలని కోరారు. పెద్ద ప్రమాదం జరిగే వరకు ఎదురుచూడకుండా అధికారులు తక్షణమే స్పందించి దెబ్బతిన్న రోడ్లను, స్పీడ్ బ్రేకర్లను పునరుద్ధరించాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ టిడిపి ఇంచార్జ్ బొంత కిషోర్ కుదల గోపి రొట్టె సుధాకర్ ఎన్ వెంకట్ పాల్గొన్నారు





# సైకిల్ యాత్రికుడికి సన్మానం చేసిన మాజీ సర్పంచ్ భీమయ్య

మంత్రాలయం, సెప్టెంబర్ 9 నీలగిరి వార్త

మంత్రాలయం:కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా సింధనూరు కి చెందిన విజయ్ గోపాల్ కృష్ణ జల జంతు జన సంరక్షణ కార్యక్రమం లో భాగంగా రైతులకు సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ 12 నదుల సందర్శన కార్యక్రమం ను సైకిల్ యాత్ర నిర్వహించారు. బుధవారం సైకిల్ యాత్ర మంత్రాలయం కి చేరుకోవడంతో మాజీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య,మాజీ ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, మల్లికార్జున, శివ కుమార్, బాలరాజు విజయ్ గోపాల్ కృష్ణ కి శాలువ కప్పి సన్మానించి తమ వంతు ఆర్థిక సహాయం అందజేశారు. లక్ష కిలోమీటర్ల సైకిల్ యాత్ర లో ఇప్పటి వరకు దాదాపు 95 వేల కిలోమీటర్ల యాత్ర లో 11 నదులు సందర్శించడం జరిగిందని వివరించారు. బ్రహ్మపుత్ర నది వరకు ఈ యాత్ర గోదావరి జిల్లా మీదుగా సాగుతుందని వారు తెలిపారు.



# రికార్డ్ సృష్టించిన శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి ఆదాయం

మంత్రాలయం, సెప్టెంబర్ 9 నీలగిరి వార్త

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపును బుధవారం రోజున శ్రీ మఠం మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, జోషి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆగస్టు,సెప్టెంబర్ నెలలు16 రోజులు గాను కరెన్సీ 3,20,66,639 రూ.కాయిన్స్,10,02,500.రూ మొత్తం అమౌంట్ 3,30,69,139.రూ బంగారు,47 గ్రాములు,వెండి,632 గ్రాములు వచ్చినట్లు శ్రీ మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ మొత్తం నగదును బ్యాంకు లో డిపాజిట్ చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సిబ్బంది, పోలీస్ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కామాంచికల్ లో ఘనంగా శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

**ఖమ్మం రూరల్, నీలగిరి వార్త సెప్టెంబర్ 9:**



మండల పరిధిలోని కామాంచికల్ గ్రామంలో సర్దార్ సర్వయిా పాపన్న గౌడ్ విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని వెంకన్న మాట్లాడుతూ1709లో ఢిల్లీ మొఘల్ సామ్రాజ్యంలో నెలకొన్న రాజకీయ అల్లకల్లోలాన్ని ఆసరాగా చేసుకుని, సర్దార్ సర్వయిా పాపన్న గౌడ్ చారిత్రాత్మక గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని తెలంగాణను పాలించిన మహనీయుని చరిత్రకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ప్రతిష్టించారని అన్నారు. సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ ను ఆదర్శంగా తీసుకుని సంఘం పటిష్టతకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డా. రాజశేఖర్ గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, పోతగాని కృష్ణారావు , బండి నగేష్ , గండి రవి, కామాంచికల్ సొసైటీ చైర్మన్ అంతుల లక్ష్మీనారాయణ, గౌడ సంఘ పెద్దలు గాడేపల్లె ఉపేందర్, పల్లె నరసింహారావు, సహాయ కార్యదర్శులు యాసరపు రాములు, బోయినపల్లి శ్రీను గౌడ్ మొక్క మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ ఎస్టీ కార్పొరేషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన.

## బీజేపీ నాయకులు తౌర్రి లక్ష్మణ్ యాదవ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పర్వతగిరి మండల బీజేపీ ఉపాధ్యక్షులు తౌర్రి లక్ష్మణ్ యాదవ్ ఈరోజు జాతీయ ఎస్టీ కార్పొరేషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాలలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిరుపతి రెడ్డి , వన్నెల వెంకటరమణ పాల్గొని హుస్సేన్ నాయక్ కి అభినందనలు తెలియజేశారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ను.

## మర్యాదగాపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని , పి సీ సీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు వరంగల్ తూర్పు నియోజకవర్గం కు సంబంధించిన పలు కీలక విషయాలు చర్చించడం జరిగిందని బస్వరాజు సారయ్య తెలిపారు.




# ఆర్ట్స్ కళాశాలలో కాళోజీ జయంతి వేడుక.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రముఖ ప్రజాకవి, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక, తెలంగాణ సాధన ఉద్యమ నేత కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య సుంకరి జ్యోతి మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తన జీవితమంతా ప్రజల సమస్యలపై పోరాడిన గొప్ప ప్రజాకవి అని అన్నారు. సామాజిక అసమానతలు, అన్యాయం, నిరంకుశత్వంపై తన కలం ద్వారా నిరంతరం ప్రశ్నించిన కాళోజీ భావజాలం నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే ధైర్యాన్ని, సామాజిక బాధ్యతను యువత అలవర్చుకోవాలని ఆమె సూచించారు. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజల ఆత్మగౌరవం కోసం కాళోజీ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొని కాళోజీ నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు.




# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అవోపా కాకతీయ వరంగల్ వారి ఆధ్వర్యంలో దేశాయ్ పేట లో ఉన్న షణ్ముఖ బ్యాంకెట్ హాల్ లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. అధ్యక్షులు మిత్తింటి శ్రీనివాసులు ఈ సమావేశానికి అధ్యక్షత వహించినారు. ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు శిరుప అనిల్ విచ్చేసి మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న ఆవోప కాకతీయ వరంగల్ వారిని అభినందించడం జరిగింది. సమాజంలో ఉపాధ్యాయులకు ఎంతో గౌరవం ఉందని భావి భారత పౌరులను తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని ఉపాధ్యాయుల రుణాన్ని మనము తీర్చలేమని అన్నారు. సన్మాన గ్రహీతలకు అభినందనలు తెలియజేశారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఉన్నత స్థానంలో నిలవడానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి చాలా మహోన్నతమైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అవోపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుండా రవీందర్ ,ఆవోపా కాకతీయ వరంగల్ప్రధాన కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ సెక్రటరీ పాల సత్యనారాయణ , అసోసియేట్ అధ్యక్షులు తాళ్ళపల్లి వాసుదేవులు ,ఆర్గనైజింగ్ సెక్రటరీ మంచాల విజయ్ ఉపాధ్యక్షులుగాదె వాసుదేవ్ , సన్మాన గ్రహీతలు వారి బంధుమిత్రులు ,ఆవోపా కాకతీయ వరంగల్ సభ్యులు పాల్గొన్నారు.




# రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలి.

## జాయింట్ కలెక్టర్‌కు వినతి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వరంగల్ జిల్లా హనుమకొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిల్లర్లు కలెక్టర్ లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, మిల్లింగ్ ప్రక్రియకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. మిల్లింగ్ సమయంలో డ్యామేజ్, నూకలు తదితర కారణాలతో ఏర్పడే షార్ట్‌ఫాల్‌పై మిల్లర్లపై చర్యలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే రబీ 2025-26 సీజన్‌కు సంబంధించిన బాయిల్డ్ రైస్, రా రైస్ డెలివరీ సమస్యలను పరిష్కరించాలని, ఎు=, టెస్ట్ మిల్లింగ్‌కు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. గత సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న మిల్లింగ్, డ్రైయిజ్, కస్టోడియన్, రవాణా చార్జీలను కూడా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించి, త్వరితగతిన పరిష్కారం చూపాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ ఆందోళనలు కొనసాగిస్తున్న నేపథ్యంలో హనుమకొండలో జాయింట్ కలెక్టర్‌కు సమర్పించిన ఈ వినతిపత్రం ప్రాధాన్యత సంతరించుకుంది.



# వేయిస్తంభాల ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించిన .

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో శ్రీ ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు. సెప్టెంబర్ 14 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో విజయవంతం చేయాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆలయంలోని శ్రీ రుద్రేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఎంపీకి వేద ఆశీర్వచనం అందించారు. ఆధ్యాత్మిక, చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన వేయిస్తంభాల ఆలయంలో నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో డి. అనిల్ కుమార్, ప్రధానార్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ అవధాని, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జన్మదిన సందర్భంగా మొక్కలు నాటిన.

## బీజేవైఎం నాయకుడు కర్నే వరుణ్ .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బుధవారం శంభునిపేట విశ్వనాథ కాలనీ బీజేవైఎం యువ నాయకుడు కర్నే వరుణ్ జన్మదిన సందర్భంగా మొక్కలు 43వ డివిజన్లో ఫ్రీడమ్ పార్క్ లో మొక్కలు నాటినారు ప్రతి ఒక్కరికి జన్మదిన సందర్భంగా రెండు మొక్కలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు నాటవలెను మనం కాలుష్య నివారణ అరికట్టవచ్చు అన్నారు.



# స్వచ్ఛ వరంగల్‌కు ఆధునిక సాంకేతికతే బలం.

## 2026లో పాల్గొన్న జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరుగుతున్న 13వ 2026లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న బుధవారం పాల్గొన్నారు. తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందంలో భాగంగా పాల్గొన్న కమిషనర్. పట్టణ నీటి నిర్వహణ, మురుగునీటి శుద్ధి, ఘన వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్, బయోగ్యాస్, ఈ-వేస్ట్ తదితర రంగాల్లోని ఆధునిక సాంకేతికతలు, వినూత్న విధానాలను పరిశీలించారు. అంతర్జాతీయ స్థాయిలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసి, వాటిని వరంగల్ నగర అవసరాలకు అనుగుణంగా వినియోగించడం ద్వారా పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన, పర్యావరణహిత వరంగల్ నిర్మాణానికి మరింత ఊతమివ్వనున్నట్లు కమిషనర్ తెలిపారు. ×ఖీూ ×అఎఖ 2026లో లభిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, నిపుణుల సూచనలు, జ్ఞాన మార్పిడి కార్యక్రమాలు నగర పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు దోహదపడనున్నాయని కమిషనర్ పేర్కొన్నారు.



# శ్రీ పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన గుండు సుధారాణి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోచమ్మ మైదాన్ లోని శ్రీ పోచమ్మ దేవాలయంలో బుధవారం రోజున కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కూడా చైర్ పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జి డబ్ల్యు ఎం సి మాజీ మేయర్ గుండు సుధారాణి" అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలులి నిర్వహించినారు.



# ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన వ్యక్తి అరెస్ట్.

### ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన వ్యక్తి అరెస్ట్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రూ.85 లక్షల వరకు నగదు, 4 తులాల బంగారం వసూలు - నకిలీ నియామక ఉత్తర్వులతో మోసంకాజీపేట: ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగ యువత నుంచి భారీ మొత్తంలో నగదు, బంగారం, అసలు విద్యా సర్టిఫికెట్లు సేకరించి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని కాజీపేట పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితుడు మెట్టు ప్రవీణ్ కుమార్ (41), నిజామాబాద్ జిల్లా నివాసిగా గుర్తించారు. ఇన్‌కమ్ ట్యాక్స్ శాఖలో ఝఇ ాాంంఱర్ఝత్, ×అఙశీఎవ ఝఇ ాటటఱఙవతీ వంటి ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగ యువతను నమ్మించి డబ్బులు వసూలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.మోసం చేసిన విధానంనిందితుడు ఎర్లతో ఉద్యోగాలు ఇప్పిస్తానని అభ్యర్థులను ఆకర్షించినట్లు పోలీసులు తెలిపారు. ఉద్యోగాలకు సంబంధించిన వెబ్‌సైట్లు చూపిస్తూ, గతంలో జారీ అయిన ఉద్యోగ నియామక ఉత్తర్వులలో పేర్లు మార్చి నకిలీ తయారు చేసి అభ్యర్థులకు చూపించినట్లు వెల్లడైంది.అంతేకాకుండా మోసం మరింత నమ్మదగినదిగా కనిపించేలా అభ్యర్థులకు మెడికల్ టెస్టులు, పోలీస్ వెరిఫికేషన్ వంటి ప్రక్రియలు నిర్వహించినట్లు నటించినట్లు పోలీసులు తెలిపారు. అలాగే లో నిర్వహించే కోర్సులను ప్రభుత్వ ఉద్యోగానికి సంబంధించిన శిక్షణగా నమ్మించి పలువురు యువతను మోసం చేసినట్లు దర్యాప్తులో తేలింది.గుర్తించిన బాధితులు - మోసం చేసిన మొత్తంఇప్పటివరకు గుర్తించిన బాధితుల నుంచి సుమారు రూ.85 లక్షల నగదు, 4 తులాల బంగారం తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. బాధితుల నుంచి అసలు విద్యా సర్టిఫికెట్లు, ఉద్యోగ సంబంధిత పత్రాలు కూడా తీసుకున్నట్లు వెల్లడైంది.స్వాధీనం చేసుకున్న వస్తువులునిందితుడి వద్ద నుంచి సుమారు రూ.18.22 లక్షల విలువైన నగదు ఇతర ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న వాటిలో:కారురూ.2 లక్షల నగదురెండు ఖవఎజూఖ౦ మొబైల్ ఫోన్లబాధితులకు సంబంధించిన అసలు విద్యా సర్టిఫికెట్లు, ఉద్యోగ సంబంధిత పత్రాలునకిలీ ఉద్యోగ నియామక ఉత్తర్వులు తయారు చేసేందుకు ఉపయోగించిన పారదర్శక



షీట్లు/ప్లాస్టర్, ఎల్లో హైలైటర్, తదితర వస్తువులు ఉన్నాయి.అదనంగా పలువురు బాధితులకు సంబంధించిన ముఖ్యమైన అసలు పత్రాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల దర్యాప్తుకాజీపేట ఏసీపీ శ్రీ పి. ప్రశాంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, కాజీపేట పోలీస్ స్టేషన్ ాఱూ ఇన్‌స్పెక్టర్ శ్రీ జే. శ్యామ్ సుందర్ పర్యవేక్షణలో పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో దర్యాప్తు చేపట్టి నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు.ఈ కేసులో మరింత మంది బాధితులు ఉన్నారా, నిందితుడి మోసాల వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు .ప్రజలకు కాజీపేట పోలీసుల సూచనప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని,ఎవత్ ద్వారా ఉద్యోగం వస్తుందని, ప్రత్యేక కోటాలో ఉద్యోగం ఇప్పిస్తామని లేదా ప్రభుత్వ అధికారులతో పరిచయాలు ఉన్నాయని చెప్పి ఎవరైనా డబ్బులు అడిగితే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన నియామక ప్రక్రియ, నోటిఫికేషన్లు, ఫలితాలు తదితర సమాచారాన్ని సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారిక వెబ్‌సైట్లు మరియు అధికారిక నోటిఫికేషన్ల ద్వారా మాత్రమే ధృవీకరించుకోవాలని సూచించారు.ఎవరైనా నకిలీ లేదా ఇతర అధికారిక పత్రాలు చూపించినప్పటికీ, వాటిని సంబంధిత శాఖ అధికారుల ద్వారా తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని పోలీసులు తెలిపారు."ప్రభుత్వ ఉద్యోగానికి షార్ట్‌కట్ లేదు - ఉద్యోగాల పేరుతో డబ్బులు అడిగే వ్యక్తులను నమ్మవద్దు.

# కాళోజి సాహిత్యం ప్రజా జీవనానికి అద్దం

### ప్రజల పక్షాన నిలిచి సామాజిక న్యాయం కోసం కాళోజి చేసిన కృషి చిరస్మరణీయం: అదనపు కలెక్టర్ విక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజాకవి కాళోజి నారాయణరావు సాహిత్యం ప్రజల జీవన విధానానికి, ఆనాటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టిందని అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. కాళోజి ఆలోచనలు, రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ విక్టర్ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కాళోజి నారాయణరావు తన రచనలు, కవిత్వం ద్వారా ప్రజల సమస్యలకు బలమైన స్వరం అందించారని అన్నారు. తెలంగాణ సమాజంలో సామాజిక చైతన్యం, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించేందుకు ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. ప్రజల పక్షాన నిలిచి సామాజిక న్యాయం కోసం కాళోజి చేసిన పోరాటం, ఆయన సాహిత్య సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.కాళోజి రచనల్లో సామాన్య ప్రజల జీవితం, వారి సమస్యలు, ఆకాంక్షలు ప్రతిబింబించాయని అదనపు కలెక్టర్ తెలిపారు. సమాజంలో నెలకొన్న అసమానతలపై తన రచనల ద్వారా ప్రశ్నిస్తూ, ప్రజల్లో చైతన్యం కలిగించిన మహనీయుడిగా కాళోజి నారాయణరావు నిలిచారని అన్నారు. ఆయన సాహిత్య స్ఫూర్తిని యువత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.కార్యక్రమంలో అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, కాళోజి నారాయణరావు ప్రజల కోసం నిరంతరం గొంతెత్తిన ప్రజాకవిగా తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పాండు, డీఎంహెచ్ఓ వెంకటేష్, ఆర్డీఓ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య,





అసిస్టెంట్ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు సాపా శివరాములు, కొంగర వెంకటి, నాగభూషణం, ఎంబీసీ నాయకులు శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొని కాళోజి నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27న జిల్లాల్లో వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ సూచించారు.బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ, పర్యాటక, ఇతర శాఖల అధికారులతో ప్రపంచ పర్యాటక దినోత్సవ ఏర్పాట్లపై ఆమె సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వాణి ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించి, వివిధ శాఖల సమన్వయంతో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని ఆకర్షణీయమైన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు.యువతలో పర్యాటక రంగంపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, పర్యాటక ప్రాంతాల ప్రచారం, అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి ఆసక్తి ఉన్న యువతను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. యువ టూరిజం క్లబ్‌ల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించే కార్యక్రమాలను దినోత్సవ వేడుకల్లో నిర్వహించాలని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 142 పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు వినూత్న ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ఫిల్మ్ టూరిజం ద్వారా పర్యాటక ప్రాంతాలను మరింత ప్రోత్సహించాలని సూచించారు.జ్ఞాన భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లో అందుబాటులో ఉన్న పురాతన మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి డిజిటలైజేషన్ చేసేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. దేవాలయాలు, మఠాలు, గ్రంథాలయాలు, విద్యాసంస్థలు, ఇతర సంస్థలు, వ్యక్తుల వద్ద ఉన్న మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి సమగ్ర జాబితా





రూపొందించాలని సూచించారు.జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, సహజ పర్యాటక ప్రదేశాలను సమగ్రంగా అభివృద్ధి చేసి, వాటికి విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా కామారెడ్డి జిల్లాను ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని వాణి ప్రసాద్ సూచించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రజలకు చేరువ చేసేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై. గిరి, క్రీడా శాఖ అధికారి రంగ వెంకటేశ్వర్లు. సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యునిగా అవకాశం పొందిన జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ 4వ రాష్ట్ర మహాసభలు ఈనెల 6, 7, 8 తేదీల్లో జరిగిన సందర్భంగా కామారెడ్డి జిల్లా నుండి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్ కి రాష్ట్ర ఏఐటీయూసీ కౌన్సిల్ గా కామారెడ్డి జిల్లా నుండి అవకాశం రాష్ట్ర నాయకత్వం ఇవ్వడం జరిగిందని ఈ అవకాశాన్ని కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తారని 44 చట్టాలను కార్మిక నాలుగు కోడ్ మార్చిన కేంద్ర ప్రభుత్వం మరియు ఎనిమిది గంటల నుండి 10 12 గంటలుగా పని గంటలు పెంచడానికి వ్యతిరేకంగా కార్మిక కనీస వేతనాలు పెరిగిన ధరలను తగ్గించాలని కార్మిక సమస్యలను పరిష్కరించాలని భవిష్యత్తులో కామారెడ్డి జిల్లాలో ఏఐటీయూసీ జిల్లా కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆందోళ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ అవకాశం రాష్ట్ర నాయకత్వం నమ్మకంతో రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి కామారెడ్డి జిల్లా కార్మిక సంఘాల తరఫున విప్లవ అభినందనలు తెలియజేస్తానం.

# మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం.

### పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.

### కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్ గుండు సుధారాణి పిలుపునిచ్చారు.వినాయక చవితి సందర్భంగా పర్యావరణ హితాన్ని చాటే విధంగా "మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం" అనే సందేశంతో రూపొందించిన పోస్టర్‌ను బుధవారం కుడా కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. వినాయక చవితి మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అని, అదే సమయంలో ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యతను కూడా గుర్తు చేసే పండుగగా జరుపుకోవాలని అన్నారు. మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించడం ద్వారా భక్తిని చాటడంతో పాటు చెరువులు, నదులు, నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడవచ్చని తెలిపారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనిక రంగులతో తయారైన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన మట్టి గణపతులను ప్రతిష్ఠించేందుకు ముందుకు రావాలని కోరారు.వినాయకుడిని మట్టితో పూజించి.. అదే మట్టిని ప్రకృతికి తిరిగి అందిద్దాం. మన భక్తి వల్ల ప్రకృతికి హాని కలగకుండా చూసుకోవడం నిజమైన బాధ్యత" అని చైర్‌పర్సన్ పేర్కొన్నారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే నేటి నుంచే పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంపొందించుకోవాలని సూచించారు. పర్యావరణహితమైన వినాయక చవితి నిర్వహణకు ప్రజలు, యువత, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కూడా ప్రాజెక్ట్ ఆఫీసర్ అజిత్ రెడ్డి, ఈఈ భీమరావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాళోజీ సాహిత్యం, సేవలు చిరస్మరణీయం.

### తెలంగాణ కోసం నిరంతరం పరితపించిన ప్రజాకవి కాళోజీ.

### అదనపు కమిషనర్ ఈసంపల్లి జోనా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కమిషనర్ ఈసంపల్లి జోనా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కమిషనర్ మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు తెలంగాణ సమాజానికి, సాహిత్య రంగానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ కోసం నిరంతరం పరితపించిన కాళోజీ తన రచనలు, ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని అన్నారు.సామాజిక స్పృహ, మానవీయ విలువలు, ప్రజాస్వామ్య భావాలను తన సాహిత్యం ద్వారా చాటిన కాళోజీ నేటి తరానికి స్ఫూర్తిదాయకుడని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తన రచనల్లో ప్రతిబింబిస్తూ, అన్యాయాన్ని ప్రశ్నించిన కాళోజీ సాహిత్యం ఎప్పటికీ సజీవంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, డీఎఫ్ఓ శంకర్‌లింగం, అకౌంట్స్ అధికారి శివలింగం, సీహెచ్ఓ లక్ష్మారెడ్డి, ఎస్ఈ రాజ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, ఎంహెచ్ఓ డా. రాజేష్, హెచ్ ఓ ప్రశాంత్, ఈఈ లు సంతోష్ బాబు, రవి కుమార్, సంజయ్ కుమార్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# హనుమకొండ అదాలత్ జంక్షన్‌లో హోటల్‌లో అగ్ని ప్రమాదం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ అదాలత్ జంక్షన్‌లోని లింగాల కేదారి హోటల్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో హోటల్ యజమాని కేదారి దంపతులు గాయపడినట్లు సమాచారం.ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన కేదారి దంపతులను చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.అగ్ని ప్రమాదానికి గల కారణాలు, ఆస్తి నష్టం తదితర పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.





# ధిక్కార స్వరం కాళోజీ నారాయణరావు - రాధాకృష్ణ

**నీలగిరి వార్త అదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ప్రజాకవి, పద్మవిభూషణ్ శ్రీ కాళోజీ నారాయణరావు 112వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముందుగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతు కాళోజీ నారాయణరావు ధిక్కార స్వరం అని తన కలం, గళంతో తెలంగాణ ప్రజా చైతన్యానికి, భాషా వికాసానికి దిశానిర్దేశం చేశారని కొనియాడారు. కాళోజీ జయంతిని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవం'గా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. పుట్టుక నీది, చావు నీది. బతుకంతా దేశానిదే అని చాటిచెప్పిన కాళోజీ సిద్ధాంతాలు, ఆయన పాటించిన విలువలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జి.ఎం, జి ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ, జిఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ, సీ.ఎం.ఓ.ఏ.ఐ జాయింట్ సెక్రటరీ రవి, ఏరియా ఈ అండ్ ఎం ఏ జి ఎం. బాలాజీ భగవతిజ, కేకే ఏజెంట్ ఖదిర్, శాంతి ఖని, ఏజెంట్ సంతోష్ కుమార్, కేకే ఓ సి పి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, డి.జి.యం పర్సనల్ సిహెచ్. అశోక్, సీనియర్ పి.ఓ ఆర్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# కాళోజీ జీవితం అందరికీ ఆదర్శం - కొప్పుల వెంకటేశ్వర్లు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ సంస్కృతికి, భాష, యాసల అస్తిత్వానికి తన జీవితాన్ని ధారబోసిన ప్రజా కవి, తెలంగాణ సాంస్కృతిక సారథి, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత శ్రీ కాళోజీ నారాయణరావు ఆశయాలు, జీవితం అందరికీ ఆదర్శప్రాయమని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ వేదికగా బుధవారం జరిగిన ప్రజా కవి శ్రీ కాళోజీ నారాయణ రావు 112వ జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించి ప్రసంగించారు. కాళోజీ నారాయణ రావు తెలంగాణ వెనుక బాటు తనం పై ఎంతో వేదన చెందుతూ, ప్రత్యేక తెలంగాణ సాధనే పరిష్కారమన్నారని, ఆ దిశగా ఆయన తన కవితల ద్వారా, రచనల ద్వారా, తెలంగాణ యాస, భాషల ద్వారా విస్తృత ప్రచారం జరిపారన్నారు. ప్రతీ వ్యక్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్యలతో జీవించాలని అందుకు ప్రభుత్వాలు అవకాశం కల్పించాలని కోరుతుండే వారని, రచయితగా, ప్రజా కవిగా, పౌర హక్కుల నేతగా ఆయన చేసిన కృషి అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) మరియు మార్కెటింగ్ టి. శ్రీనివాస్ కాళోజీ నారాయణ రావు తెలంగాణకు చేసిన సేవలను గుర్తించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి భవన్ లోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి : సీపీ అంబర్ కిషోర్ ఝా

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**








మందమర్రి సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, మహిళల భద్రత, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాల పై ప్రత్యేక దృష్టి సారించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం సీ.పీ అంబర్ కిషోర్ ఝా మందమర్రి సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్, ఏసీపీ కిరణ్ కుమార్, సీ.ఐ పి. రమేష్ పుష్పగుచ్ఛం అందించి సీ.పీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం సీపీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీసు అధికారులతో కలిసి సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను క్రమబద్ధంగా ఉంచడంతో పాటు వాటికి సంబంధించిన వివరాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు, పెండింగ్ ట్రయల్ కేసులకు సంబంధించిన ఫైళ్లను సీపీ పరిశీలించారు. దర్యాప్తు పురోగతి, కేసుల ప్రస్తుత స్థితి, నిందితుల అరెస్టులు, పెండింగ్‌లో ఉన్న కేసులు, వాటి పెండింగ్ కు గల కారణాలను సీఐ రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సీఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు. నేర దర్యాప్తులో వస్తున్న ఆధునిక పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం పై ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని అధికారులకు సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మందమర్రి సర్కిల్ అత్యంత కీలకమైన ప్రాంతమని సీపీ తెలిపారు. మందమర్రి పాత, విస్తృతమైన పట్టణ ప్రాంతం కావడంతో పాటు రామకృష్ణాపూర్ పట్టణ శివారు ప్రాంతాలు, కాసిపేట, దేవాపూర్ ప్రాంతాలు దూరంగా ఉండటం, మారుమూల మరియు గిరిజన ప్రాంతాలు కూడా ఉండటంతో పోలీసులకు ప్రత్యేక సవాళ్లు ఉన్నాయని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా, స్నేహపూర్వకంగా వ్యవహరించి, చట్ట పరిధిలో సాధ్యమైనంత సహాయం అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించే విధంగా పోలీసింగ్ ఉండాలని, ప్రజల్లో పోలీసులపై నమ్మకం మరియు భరోసా పెంపొందించాలని తెలిపారు. మందమర్రి ప్రాంతంలో రహదారి, రైల్వే మార్గాల ద్వారా రాకపోకలు అధికంగా ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, షీ టీమ్స్ మరియు మహిళా పోలీసు సిబ్బంది కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. సింగరేణి గనులు ఉన్న ప్రాంతాల్లో భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ కార్మికులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు, కేసుల దర్యాప్తు మరియు పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీపీ సూచించారు. సర్కిల్ పరిధిలో నమోదైన ప్రాపర్టీ నేరాలను సమర్థవంతంగా ఛేదిస్తున్నందుకు సీఐ మరియు పోలీసు సిబ్బందిని సీపీ అభినందించారు. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టడంలో పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని సీపీ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. మత్తు పదార్థాల నియంత్రణ, నిర్మూలన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈగల్ టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఇప్పటివరకు రెండింతలు ఎక్కువగా డ్రగ్స్, గంజాయి కేసులు నమోదు చేసినట్లు సీపీ తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైన వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా 15 రోజుల పాటు చికిత్స, అవసరమైన సహాయం అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా యువత, అమాయకులు ఇతరుల ప్రభావానికి లోనై మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కల్పించడంతో పాటు, ఇప్పటికే అలవాటైన వారిని ఆ వ్యసనం నుంచి బయటపడేలా సహకరిస్తున్నామని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా టాస్క్‌ఫోర్స్‌కు తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతో రామగుండం కమిషనరేట్‌ను మత్తు పదార్థాల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నాం. అక్రమంగా రవాణా చేసే వారు, విక్రయించే వారు, వినియోగించే వారు ఎవరినీ ఉపేక్షించేది లేదు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం అని సీపీ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు.

# కాళోజీ సేవలు ఆదర్శప్రాయం - తుంగపిండి రాజలింగు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ తెలంగాణ భాష, యాసలోని పదును, ప్రత్యేకతను తన రచనల ద్వారా చాటిచెప్పిన కాళోజీ నారాయణరావు ప్రజల భాషలోనే ప్రజల సమస్యలు, ఆకాంక్షల కోసం పోరాటం చేశారని అన్నారు. తన కలాన్ని సామాజిక చైతన్యానికి సాధనంగా మలచి, అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, మానవ హక్కుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ భాష కేవలం మన మాట తీరు మాత్రమే కాదని, అది మన సంస్కృతి, జీవన విధానం, ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణ భాష, యాసకు సాహిత్య గౌరవాన్ని తీసుకురావడంలో కాళోజీ పాత్ర ఎంతో విశిష్టమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సాయికిరణ్, రెవెన్యూ ఆఫీసర్ పి.కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి.రాజేశ్వరి, ఎ.రాణి, ఈ. రాజేశ్వరి, ఎం.ఏ.సమీర్, ఈ. వసంత్, బి. ప్రదీప్, పున్నం చందర్, ఏ. రఘురాం, ఏ. శిరీష్, బి.శ్యాంబాబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయకచవితి పండుగ ఏర్పాట్లపై ఛైర్‌పర్సన్ అధ్యక్షతన సమీక్షా సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వినాయకచవితి సందర్భంగా భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూవినాయక మండపాల వద్ద మురికి కాల్వలు శుభ్రం చేసి నిత్యం పరిసర విభాగాలు శుబ్రంగా ఉండేలా ప్రణాళికలు చేయాలని శానిటేషన్ విభాగానికి సూచించడం జరిగింది. వినాయకచవితి పండుగ నిమజ్జన మార్గాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల అమరిక, తాగునీటి సరఫరా, రహదారుల నిర్వహణ, నిమజ్జన ప్రదేశాల్లో అవసరమైన వసతులు, వాహనాల ఏర్పాటు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఛైర్‌పర్సన్ సూచించారు. ప్రజల సౌకర్యం, భద్రతకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని అధికారులను అదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ కాసార్ల గోదావరి స్వామి, కమిషనర్ పర్వతాలు , సీఐ నరహరి, పట్టణ ఎస్సై లు, ఎమ్మార్వో హిమబిందు, విద్యుత్ శాఖ ,కౌన్సిలర్స్ షేరు,అంజాద్ ,చిట్టిబాబు ,హాఫీజ్, ప్రభాకార్, లోలం శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# మర్కల్ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి మర్కల్ నందు కాళోజీ నారాయణరావు 112 జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు విభాగపు ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి అధ్యక్షోపన్యాసం చేస్తూ కాళోజి నిరాడంబర జీవితం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం అన్నారు. విద్యార్థులు జంకు లేకుండా ఉత్సాహంగా రచనలు చేయాలని వాటిని మన కళాశాల మ్యాగజన్లో ప్రచురించే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం తెలుగు శాఖ అధ్యక్షులు రంగు ఉదయిని మాట్లాడుతూ కాళోజీ జీవితాన్ని వారి వ్యక్తిత్వాన్ని విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్.కృష్ణవేణి, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కే.వనజ లతో పాటుగా అధ్యాపక బృందం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# పెండింగ్ ఫీజు బకాయాలను విడుదల చేయాలి

**విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**నాలుగు సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు రాక కళాశాలల ఇబ్బందులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ప్రాంగణంలో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యం రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు పట్టణంలోని అన్ని డిగ్రీ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, యాజమాన్యాలు పెండింగ్ ఫీజు బకాయాలను విడుదల చేయాలని కోరుతూ మానవహారం నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం టాస్క్ జిల్లా కన్వీనర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరి వల్ల లక్షలాదిమంది విద్యార్థులు కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కోర్సులు పూర్తి అయిన ఫీజు బకాయలు రాకపోవడంతో కళాశాలలో సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉన్నదని అన్నారు. 2021 సంవత్సరం చెల్లించాల్సిన ఫీజు బకాయలు చెల్లించకుండా 2026 బకాయిలను విడుదల చేస్తానని చెప్పి విద్యార్థులను మోసం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు,చరిత్రలో విద్యార్థులను,నిరుద్యోగులను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వాలు అన్ని అధికారాన్ని



కోల్పోయాయని,అదే పరిస్థితి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తుందని అన్నారు.ప్రజా పాలన పేరుతో దగా పాలన చేస్తూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని దానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల అధ్యాపకులు అమృత దత్తాద్రి, సాయిబాబా, కొడిపాక సత్యనారాయణ, విజయ్ కుమార్,మనోజ్ కుమార్, అనిల్ రెడ్డి,తిరుపతి రెడ్డి,బాబర్, వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# హృదయాలను తడిమిన మనిషి జంగిల్ రవీందర్

**విల్ ది పెయిన్ నెవర్ ఎండ్ - మేడిపల్లి సంపత్..**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షుడు జంగిల్ రవీందర్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ప్రవేట్ ఆసుపత్రిలో బుధవారం ఉదయం తుది శ్వాస విడిచారు. జంగిల్ రవీందర్ రెండు దశాబ్దాలుగా గులాబీ పార్టీకి, కార్మికులకు, ప్రజలకు ఎనలేని సేవలు అందించారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు రాజకీయ ప్రవేశం చేయకముందు నుండి ఓదెలు వెంట ఉంటూ వచ్చారు. ఓదెలు గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన జంగిల్ రవీందర్, మేడిపల్లి సంపత్ లు నల్లాల కుటుంబంలో ఒక్కరిగా నిలిచారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో జరిగిన అనేక నిరసనలకు గాను కేసుల పాలయ్యారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడిగా జంగిల్ రవీందర్ ల మధ్య మనస్పర్థల కారణంగా కొన్ని సమయాల్లో ఒకరికొకరు దూరంగా ఉన్న ఒకరినొకరు విడిచి ఉన్న సందర్భాలు చాలా అరుదు. గులాబీ పార్టీని బలపరచడం నుండి యూనియన్ ఉనికి చాటడం, స్థానిక సమస్యల పై సమరశీల పోరాటాలు చేయడం కనిపిస్తుంది. విద్యార్థి దశ నుండి అనేక పోరాటాలు చేసిన ఇరువురు నాయకులు సూర్యాస్తమయం నుండి సూర్యోదయం వరకు పగలు రాత్రి అంటూ తేడ లేకుండా గంటల పాటు నిలుచొని సుదీర్ఘ చర్చలు జరిపేవారు. గులాబీ పార్టీ గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో బాల్క సుమన్ గెలుపు కోసం శ్రమించి అప్పటి ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాలకు అనుగుణంగా పని చేశారు. 2023 ఎన్నికల్లో బాల్క సుమన్ ఓటమి చెందిన బాల్క వెంటే మేము అంటూ చివరి శ్వాస వరకు పట్టణంలో గులాబీ పార్టీ బలం సన్నగిల్లకుండా చూసుకున్న నికార్సయిన నాయకుడు జంగిల్ రవీందర్. యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అందరి కష్టసుఖాల్లో అండగా ఉన్న జంగిల్ రవీందర్ మరణ వార్త కంటతడి పెట్టించింది. తన హృదయ స్పందన జంగిల్ రవీందర్ అంటూ తనను ఒంటరిని చేశావు అని మేడిపల్లి సంపత్ కన్నీరుమున్నీరయ్యారు. ఉద్యమకారుడిగా, విశిష్టమైన వ్యక్తిత్వం కలిగిన మనిషిగా, మేధావి, నేత సాధారణ కార్యకర్తగా ఒకే వ్యక్తిలో అన్ని మేళవించి ఉండటమే రవీందర్ ప్రత్యేకత అని సంపత్ అన్నారు. పార్టీలో బాధ్యతయుత స్థానంలో ఉన్న సాధారణ కార్యకర్తల గోడకు పోస్టర్లు అంటించడం, కరపత్రాలు పంచడం, బ్యానర్లు కడుతూ పార్టీ ప్రచారాలను ప్రజల్లోకి తీసుకవేలడంలో అన్ని విధాల పనులు తన భుజాల మీద వేసుకొని చేసేవారని సంపత్ గుర్తు చేసుకున్నారు. వ్యవస్థల బాధ్యతల ఉల్లంఘన జరిగినప్పుడు బాధితుల పక్షాన ఒక రాయబారిగా అధికారులతో చర్చించి







తక్షణ ఉపశమన చర్యలను అమలు చేయించడానికి ఎంత ప్రాధాన్యతనిస్తారో అంతే నిక్కచ్చిగా అధికారుల, ఉద్యోగుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తారని అన్నారు. మేము తడమగలిగిన మనిషి జంగిల్ రవీందర్ అన్న, తమ హృదయాలను తడిమిన మనిషి రవీందర్ అంటూ విల్ ది పెయిన్ నెవర్ ఎండ్ అంటూ రవీందర్ హితులు, సన్నిహితులు, గులాబీ పార్టీ శ్రేణులు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. గురువారం ఉదయం రవీందర్ చివరి మజిలిలో తుది వీడుకోలు పలికేందుకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొననున్నారు.

# ఉమెన్ సేఫ్టీ వింగ్ కార్యక్రమాలపై జిల్లా ఎస్పి సమీక్ష

**మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో షీ టీమ్స్, భరోసా బృందం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ూాఖ), ూాూౌ కమిటీ సభ్యులు, ఱజ=దీ ఱూౌ గట్టుమల్లు మరియు ఱజ=దీ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గణేష్ మండపాలు, ఉత్సవ ప్రదేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగు రద్దీ ప్రాంతాల్లో, ముఖ్యంగా రాత్రి వేళల్లో షీ టీమ్స్ నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగించాలని సూచించారు. మహిళలను వేధించే ఆకతాయిలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మహిళలు ఎలాంటి భయం లేదా ఇబ్బందికి గురికాకుండా సురక్షిత వాతావరణం కల్పించేందుకు పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో భరోసా బృందం ద్వారా బాధిత మహిళలకు అందిస్తున్న సేవలపై జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు. బాధితులకు అందిస్తున్న కౌన్సెలింగ్, న్యాయపరమైన సహాయం, భద్రత మరియు మార్గదర్శకత్వం గురించి బృందం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత మహిళలకు సకాలంలో అవసరమైన సహాయం అందిస్తూ, వారి సమస్యలను సానుభూతితో పరిష్కరించాలని, మహిళలకు మరింత చేరువగా ఉంటూ వారిలో భద్రతా భావాన్ని పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. అలాగే, కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు ూాూౌ చట్టం అమలు, ఫిర్యాదుల స్వీకరణ, బాధితులకు అందించాల్సిన సహాయం వంటి అంశాలపై సమీక్షించారు. ప్రతి మహిళకు గౌరవం, భద్రత లభించేలా సురక్షితమైన పని వాతావరణం ఏర్పరిచేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. షీ టీమ్స్, భరోసా, ూాఖ, ూాూౌ కమిటీలు మరియు ఱజ=దీ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ మహిళల రక్షణకు సంబంధించిన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. చివరగా, మహిళల భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు బాధ్యత గా తీసుకోవాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. మహిళలు, బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి కె నరసింహారెడ్డి. ఱజ=దీ డిఎస్పి గట్టుమల్లు, సంబంధిత అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.







## బుట్టబొమ్మ ఢ బీబీ బ్రదర్స్ షాప్స్ ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్‌పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'బుట్టబొమ్మ ఢ బీబీ బ్రదర్స్' షాప్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, షాప్స్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ మాట్లాడుతూ నూతనంగా వ్యాపారం ప్రారంభించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం విజయవంతంగా కొనసాగుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు, మెరుగైన సేవలు అందించి వినియోగదారుల ఆదరణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సందీప్ ,గర్గుల్ సర్పంచ్ చింతల దివ్య రవితేజ,నాయకులు నాగరాజు ,దాసు ,ప్రేమ్ ,శంకర్ గౌడ్,యూనుస్,రమేష్ 'బుట్టబొమ్మ బీబీ బ్రదర్స్' నిర్వాహకులు, వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## కాళోజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మున్సిపల్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల హక్కులు, భాష, సంస్కృతుల కోసం కాళోజీ నారాయణరావు చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. తన రచనలు, కవిత్వం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన కాళోజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కాళోజీ చూపిన బాటలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాళోజీ నారాయణరావు సేవలను, సాహిత్య కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు ,కౌన్సిలర్స్ షేరు, కాళ్ళ గణేష్ , యునుస్ , ప్రభాకర్ ,లక్ష్మణ్, మున్సిపల్ టిపిఓ దేవరాజు, ఆర్వో గోపాల్ రెడ్డి, ఏ ఈ వేణు ప్రసాద్, భాగ్యలక్ష్మి, మల్లికార్జున్, సాయి కిరణ్, నవీన్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సంక్షేమానికి టి యూ డబ్ల్యూ జె. (ఐ జె యు) కృషి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యూ జె(ఐ జెయు ) నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ తెలిపారు. బుధవారం ఆదిలాబాద్ మహాసభకు వెళ్తున్న ఆయనను జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. త్వరలో జిల్లాలో జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ ) టెక్నాలజీపై సమగ్ర శిక్షణ అందించి వార్తల సేకరణ, ఎడిటింగ్, వేగవంతమైన వార్తా ప్రసారంలో నైపుణ్యాలను పెంపొందిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు వృత్తి నైపుణ్యాల అభివృద్ధే. టి యు డబ్ల్యూ జె.ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రజినీకాంత్, కార్యదర్శి రాజేష్, కోశాధికారి వెంకటేష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అబిద్, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.